17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

02 శుక్రవారం, ఆగస్టు 2024 పేజీలు: 08


## తల్లిపాలు బిడ్డకు అమృతాహారం

### ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: తల్లిపాలు బిడ్డకు అమృతాహారం ప్రపంచంలో నేటి వరకు తల్లిపాలకు ప్రత్యా మ్నాయం ఏదీ లేదని.. శిశువు ఆరోగ్యంగా ఎదగడంలో తల్లిపాలు కీలకపాత్ర పోషిస్తాయని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. గురువారం కడప జిజిహెచ్, రిమ్స్‌లోని నవజాత శిశు విభాగంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తల్లిపాల ఆవశ్యకత గురించి మాట్లాడుతూ. పుట్టిన బిడ్డకు తొలి ఆహారం తల్లి పాలు. తొలి టీకా కూడా అమ్మపాలే..! నూటికి నూరు శాతం పోషక విలువలున్న తల్లిపాలు శిశువు ఆరోగ్యంగా ఎదగడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు.భవిష్యత్తులో 4లో

## పరుగులు తీసిన కృష్ణా జలాలు

### చాపాడు కెసి కాలువకు నీరు విడుదల

### సాగునీటితో ఆయకట్టు రైతులు హర్షం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: జిల్లా సరిహద్దులోని రాజోలి గ్రామం వద్ద ఉన్న చాపాడుకెసి కాలువ హెడ్ రెగ్యులేటర్ నుండి గురువారం నీటిపారుదల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. జాన్సన్ 70 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. హెడ్ రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక పూజలు అనంతరం షట్టర్‌ను తెరిచారు. ఈ నీటి విడుదలతో కృష్ణా జలాలు కాలువ వెంబడిపరుగులు తీశాయి. సాగునీరు విడుదలతో ఈ ప్రాంత ఆయకట్టు రైతులు హర్షం 6లో

## అర్హులందరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

- ప్రతినెల 1వ తేదీన 100 శాతం పెన్షన్ల పంపిణీ
- పెన్షన్లకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి
- రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో నడిపించాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయం
- పేదవారి ఆకలి తీర్చడానికి త్వరలో అన్న క్యాంటీన్లు ప్రారంభం
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు మంజూరు చేసి పేదరికం లేని సమాజ స్థాపనకు కృషి చేయడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద రాయచోటి పట్టణంలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడు లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అర్హులందరికీ ప్రతినెల 1వ తేదీనే ఇంటి ముంగిటకు వెళ్లి పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి సంక్షేమ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజక వర్గంలో దాదాపు 40 వేల మందికి పెన్షన్ లు ఇవ్వడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్నట్లయితే వచ్చేనెల వారికి కూడా పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదవారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం త్వరలో అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరుగు తుందన్నారు. గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని మళ్లీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి కూలీల కడుపు నింపడం చాలా 6లో

## సంక్షేమం అందిస్తాడు - అభివృద్ధి చేస్తాడు

### రైతులకు అండగా చంద్రబాబు

### ఆదినిమాయపల్లిలో కేసీ కెనాల్ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బాకరాపురం గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభించి అనంతరం ఆదినిమాయపల్లి ఆనకట్ట వద్ద గురువారం అధికారులతో కలిసి కేసీ కెనాల్ నీటిని విడుదల చేసిన కమలాపురం శాసన సభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమం చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు, రైతుల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగు వేస్తుందని చంద్రబాబు నాయుడు పరి పాలనలో రైతులు అభివృద్ధి చెందుతారన్నారు, కమలాపురం ఎమ్మెల్యేగా ఆదినిమ్మాయపల్లిలో కేసీ కెనాల్ నీటిని విడుదల చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు, ఈ నీటి ద్వారా కమలాపురం నియోజకవర్గంలోని 9వేల ఎకరాలకు, కడప నియోజకవర్గంలో 4వేల ఎకరాలకు నీరు ఉపయోగపడుతుందన్నారు, మనకు ఇక్కడ వర్షాలు పడకపోయినా మనకు నీరు రావడానికి కారణం ముఖ్యమంత్రి ముందుచూపు ఆలోచనే అని అన్నారు, చంద్రబాబు ఒక విజన్‌తో ఆరోజు పట్టిసీమ పూర్తి చేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు, ఇవే కాకుండా రైతులందరికీ మరింత మేలు జరిగే రోజులు దగ్గర్నే ఉన్నాయని తెలిపారు, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం అందించడంలో చంద్ర బాబుకే సాధ్యమన్నారు, ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ముఖ్య మంత్రితో మాట్లాడడం జరిగిందని కమలాపురం నియోజకవర్గంలోని అభివృద్ధికి అలాగే రైతులకు జరిగే మేలుల గురించి వివరించగా త్వరలోనే అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మాట ఇచ్చారని తెలిపారు, ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచి ఇంటికి పంపించడం జరుగుతుందని అన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటికి వచ్చి పెన్షన్ అంది స్తున్నామన్నారు, రాష్ట్రంలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందడమే ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు, ఈ కార్యక్ర మంలో మండల అధికారులు, మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, 4లో

## ప్రజా సంక్షేమమే చంద్రన్న ధ్యేయం - చమర్తి



అన్నమయ్యజిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :గురువారం రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం నందు పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పింఛను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ విధానంపై చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు ఒంటరి మహిళలకు ఎదురుచూసే పని లేకుండా ఒకటో తారీఖున ఇంటి వద్దే సచివాలయ సిబ్బందిచే చంద్రన్న సారధ్యంలో పింఛన్ పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికిలబడ్డ, ప్రజా సంక్షేమమే మొదటి ప్రాధాన్యతగా భావించి పెన్షన్ అందజేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు 4లో

# పెన్షన్ల పంపిణీ విజయవంతం

## మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య



యర్రగుంట్ల మేజర్ న్యూస్ గురువారం ఉదయం ఐదు గంటల నుంచి నగర పరిధిలో 20 వార్డులలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కూటమి నేతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్లను వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లు 3678 మందికి పెన్షన్లను అందజేశామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ పెన్షన్ల కార్యక్రమం సచివాలయ ప్రకారం ఆయా అడ్మిన్లు కలిసి ఆయా సచివాలయ పరిధిలోని కూటమి నేతలతో కలిసి ఈ పెన్షన్ల కార్యక్రమం పంపిణీ చేశామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎక్కడ అవకతవకలు జరగకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేశామని తెలియజేశారు.

# క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించండి

## క్రీడామంత్రిని కోరిన టెన్నికాయిట్ అసోసియేషన్ కన్వీనర్ రవికుమార్



వేంపల్లె మేజర్ న్యూస్: ఆయా క్రీడలకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడాకారులను ప్రోత్సా హం అందించాలని క్రీడా, యువజన, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డిని ఉమ్మడి కడప జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.బి. రవికుమార్ కోరారు. గురువారం అన్నమయ్య జిల్లా కేంద్ర మైన రాయచోటిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ఆయన కలిశారు. అనంతరం శాలువ కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించారు. రాయచోటి కేంద్రంగా రాష్ట్ర క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఎంపిక పోటీలు నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నామని మంత్రి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. క్రీడల అభివృద్ధికి మీరు చేస్తున్న కృషికి ఫిదా అయామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో క్రీడా స్టేడియాలు అధ్వానంగా ఉన్నాయని, వీటిని పునరుద్ధరణ చేయాలని, క్రీడా శిక్షకుల సంఖ్య పెంచాలని మంత్రిని కోరారు. త్వరలో పూర్తి స్థాయి టెన్నికాయిట్ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించి నూతనపాలకవర్గాన్ని ఎన్నుకుంటామనిరవికుమార్ మంత్రిదృష్టికి తీసుకెళ్లారు.

# పండుగ వాతావరణంలో పెన్షన్లు పంపిణీ

## హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం, నిమ్మనపల్లి మండలంలో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతోపాటు రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మీ హాజరయ్యారు.ఇందులో భాగంగా రామాచార్లపల్లిలో ఎమ్మెల్యే తన చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి సచివాలయ సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులు లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెల కొందన్నారు. అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుఇచ్చిన మాట ప్రకారం అవ్వ, తాత, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలు అందజేసి దేశచరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారని కొని యాడారు. కార్య కమంలో టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ విద్యాసాగర్, శివకృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి భార్యకు రేషన్ డీలర్‌గా విధులు తొలగించాలని రామకృష్ణారెడ్డి డిమాండ్

కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలంలోని పుల్లారెడ్డి పల్లె రేషన్ షాప్ నెంబర్ 12 లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు భార్య విజయలక్ష్మి రేషన్ డీలర్ గా విధులు నిర్వహిస్తున్నారని పుల్లారెడ్డి పల్లె పంచాయతీ ముసల రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగికి రేషన్ కార్డు ఉండనప్పటికీ వారు రేషన్ డీలర్‌గా విధులు ఏ విధంగా నిర్వహిస్తారని ఆయన అన్నారు. గురువారం పుల్లారెడ్డిపల్లి రేషన్ డీలర్‌పై సమగ్ర విచారణ చేపట్టి తొలగించాలని కలసపాడు డిప్యూటీ తాసిల్దార్ శివ శంకర్ కు ఫిర్యాదు చేశారు. డిప్యూటీ తాసిల్దార్‌ను వివరణ కోరగా రేషన్ డీలర్లపై ఫిర్యాదు వాస్తవమేనని విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తల్లిపాలే బిడ్డలకు అమృతం

## సిడిపిఓ వసంత భాయ్



కమలాపురం మేజర్ న్యూస్ తల్లిపాలే బిడ్డకు అమృతం లాంటిదని ఐసిడిఎస్ సిడిపిఓ వసంత బాయి పెద్ద చెప్పలి పీహెచ్సీ డాక్టర్ బి హిమనూర్ తెలిపారు గురువారం మండలంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మరియు పెద్ద చెప్పలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో ప్రపంచ తల్లి పాలవారోత్సవాలు భాగంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 7 వ తేది వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాల కార్య క్రమా లు చేపట్టడం జరుగుతుందన్నారు ఇందులో భాగంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో వారం రోజులపాటు తల్లిపాల విశిష్ట గురించి పలు విధాలుగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లులు అందరూ అంగన్వాడీలో ఇచ్చే టేక్ హెూం రేషన్, పిల్లలకు బాలం మృతం తీసుకోవాలని వాటివల్ల కలిగే లాభాల గురించి వివరించారు. కార్య క్రమం లో పిహెచ్ఓ, అంగన్వాడిసూపర్వైజర్, ఏఎన్ఎం అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భవంతులు, బాలింతలు.పాల్గొన్నారు..

# ప్రభుత్వ భూములను ఆన్లైన్ చేసిన విఆర్ఓ జగదీష్‌ను సస్పెండ్ చెయాలి



గోపవరం మేజర్ న్యూస్ బద్వేల్ తాసిల్దార్ కార్యాలయం నందు వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ మాట్లాడుతూ బద్వేల్ మండలం సి.కొత్తపల్లి సర్వే నెంబర్ 54/3. 54/4. 54/5.54/6.54/7. ఈ సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉందని గతం అనేక సందర్భాలలో పోరాటాలు చేసిన ఫలితం లేని సమయంలో ఐదు నెలల కిందట బద్వేల్ రూరల్ ప్రాంతాల ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూపోరాటం చేయడం జరిగింది. 55 సర్వే నెంబర్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూముల్లో అనేకమంది వీఆర్వో జగదీష్‌కు కొంత చిల్లర ఒప్పజెప్పి బినామీ పేర్లతో సర్వే నంబర్ 54/3. 54/4.54/5.54/6 ఇంతవరకే ఉన్న లెటర్లలో కొత్తగా ఆన్లైన్ 54/7 లెటర్ సృష్టించి సింగమల వెంకటసుబ్బమ్మ పేరుతో ఎక్కించుకొని ఈ భూమిని కొంతమంది రాజకీయ నాయకులు రాజకీయాన్ని అడ్డం పెట్టుకొని మాభూమి ఆన్లైన్ అయిందంటూ జెసిబి డ్రోజర్ పెట్టి చదును చేస్తూ ఉండగా జగదీష్ విఆర్ఓకు అనేకసార్లు ఫోన్ చేసి చెప్పినా పట్టించుకోకుండా విని విననట్టు దాటేస్తున్నాడు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు వెళ్లి జెసిబిలను అడ్డుకోగా అప్పుడు జెసిబి వాళ్లు వెనుతిరిగి వెళ్లిపోవడం జరిగింది. ప్రభుత్వ భూములను వీఆర్వో జగదీష్ అమ్ముకుంటున్నాడు. పై అధికారులు చర్యలు తీసుకొని ట్రాన్స్ఫర్ చేసి లేదా సస్పెండ్ చేయాలని కోరుతున్నాము. ఆన్లైన్ బినామీ పేర్లతో ఎక్కించిన పేర్లను రద్దు పరచాలని కోరుతూ ఉన్నాము. లేదా ఈ సర్వే నెంబర్లలో ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయాలని వారు హేచ్చరించారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ రూరల్ కార్యదర్శి రవిచంద్ర, బికోడూరు మండల కార్యదర్శి రామ్మోహన్, అట్లూరు మండల కార్యదర్శి ఈ రమణ, కార్యకర్తలు సునీత, సరస్వతి, మరియమ్మ స్వప్న. రామకృష్ణ, 150 మంది పాల్గొన్నారు.

# ఆకస్మికంగా బియ్యం గోడౌన్ తనిఖీ



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని కె బుడుగుంటపల్లె సమీపం లో ఉన్న బియ్యపు గోడౌన్‌ను రాజంపేట సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ జేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు , తూనీకలు, కొలతలును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో స్థానిక బియ్యపు గోడౌన్ నందు తక్కువ మోతాదులో బియ్యంతో కాలంలో అవకతవకలు జరుగుతున్నాయని సమాచారం బయటకు రావడంతో, ఎట్టకేలకు గురువా రం రాజంపేట సబ్ కలెక్టర్ వైకొం నిధియా దేవి తనిఖీ చేశారు. అక్కడున్న సిబ్బందిని ఏ విధంగా తూకాలల్లో హనుమాన్లు వస్తున్నాయని పలు రకాల ప్రశ్న లను వారిని అడిగి తెలుసుకున్నారు. తూకాలల్లో తేడా వస్తే చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. కాగా రైల్వే కోడూరు మండలంలో పలు గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్ల పంపిణీ కార్య క్రమాన్ని స్థానిక ఎంపీడీవో, యుఓపిఆర్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. వీరి వెంట డిప్యూటీ తాసిల్దార్ రెడ్డిప్రసాద్, ఆర్ఐరాజశేఖర్, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల పోరాటం ఫలించింది



జమ్మలమడుగు మేజర్ న్యూస్ నేడు 01.08. 2024న దేశ అత్యు న్నత న్యాయస్థానము సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనము ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ ఇచ్చి న చారిత్రాత్మక తీర్పును స్వాగ తిస్తూ జమ్మలమడుగులో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ ఏపీ జెన్కో రాష్ట్ర అధ్యక్షులు కే సాల్మన్ మాట్లాడుతూ సుప్రీం తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలించిందని అన్నారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాట్లా డుతూ ఈ విజయం ఏ ఒక్కరికి అనుకూలం కాదు వ్యతిరేకం కాదని ఎస్సీలోని అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా లక్ష్యం కోసం 30ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేసి ఇంతటి గొప్ప విజయాన్ని అందించిన మందకృష్ణ మాదిగకి మాదిగ ఉపకులాలు రుణపడి ఉంటాయని అన్నారు. ఈ విజయాన్ని మాదిగ అమరవీరులకు అంకితం ఇస్తున్నామన్నారు. 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ సింగరయ్య, ఎంఎఫ్ ఏపీ జెన్కో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓ. నరసింహులు, కె. బాల ఓబయ్య, నియోజకవర్గ ఇన్చార్జి, వై. చిన్నయ్య, నరసింహులు, చంద్రకుమార్, ఓబులేసు, దస్తగిరి, సుబ్బయ్య, ఓబయ్య, సుబ్బరాయుడు, ప్రతాప్, రాంపుల్లయ్య, రామకృష్ణ, నాగరాజు, నాగన్న, రామాంజనేయులు, ప్రసాద్, మల్లేష్, బాలన్న, చంద్రశేఖర్, హరి పాల్గొన్నారు.

# మాట ఇస్తే తప్పని నేత చంద్రబాబు

## ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట ఇస్తే ఆ మాటలు నెరవేర్చే వరకు విశ్రమించని నాయకునిగా చంద్ర బాబు నాయుడు పరిపాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే పుత్త కృష్ణ కృష్ణ రెడ్డి తెలిపారు గురువారం దేవరాజు పల్లి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా గత నెలలో పెంచిన 4 వేల రూపాయల పింఛను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 3000 పింఛన్ 4000 పెంచి అందజేస్తున్నారు అన్నారు ఒకసారి చంద్రబాబునాయుడు మాట ఇస్తే అది నెరవేర వరకు విశ్రమించకుండా పనిచేసే నాయకుడని ఆయన ఆధ్వర్యంలోనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు అనంతరం నగర పంచాయతిలోని, తూర్పు గండ్లూరు కాలనీలోని పెద్ద కాలువలో పేరుకు పోయిన చెత్త చెదారాని జేసీబీ సహాయముతో గురువారం తొలగించే పనులు ప్రారంభించారు. ఈ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా, స్థానిక నాయకులు రామయ్య, సూర్య స్కూల్ సుబ్బా రెడ్డి, మెరిన్ ప్రసాద్, గంగరాజు, చిన్న రాయుడు పాల్గొన్నారు.

# తల్లిపాలు శ్రేష్టం

## రాజంపేట సబ్ కలెక్టర్ వైకోం నిధియా దేవి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ తల్లిపాలతో అత్యంత శ్రేష్టం అని చిన్నా రులకు తల్లిపాలు అమృతమని రాజంపేట సబ్ కలెక్టర్ వైకోం నిధియా దేవి అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో సమావేశ మందిరం సిడిపిఓ సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలను ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని వారు సూచించారు. మండలంలో ఏడు రోజులు పూర్తిస్థాయి లో అన్ని అంగనవాడి కేంద్రాలలో నిర్వహించాలని అదేవిధంగా ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఆయా కేంద్రాల నందు అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిం చాలని ఆమె సూచించారు. బుధవారం అంగన్వాడి వర్కర్లుకు, ఆశా వర్కర్లకు తల్లి పాలపై అవగాహన సదస్సును నిర్వహిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఆయేషా ఎంపీడీవో సుబ్రహ్మణ్యం సూపర్వైజర్లు యశోద సుబ్బలక్ష్మి అనసూయ మణిమ్మ నిర్మల జయలక్ష్మి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

## సయ్యద్ సలావుద్దీన్



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా నర్రెడ్డి తులసిరెడ్డితో పాటు తాము కూడా యువ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని ప్రముఖ సంఘసేవకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సయ్యద్ సలావుద్దీన్ అన్నారు గురువారం తులసి రెడ్డి 73వ జన్మదినోత్సవం సందర్భంగా వేంపల్లిలో ఉన్న ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ సందర్భం గా సలావుద్దీన్ మాట్లాడుతూ తులసి రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు ఇప్పటికే బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీపై దేశ వ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉందని చెప్పారు కేంద్రంలో రాబోయే ది కాంగ్రెస్ ప్రభుత్వమే నని చెప్పారు ఇందులో డైమండ్ హయూబ్, షేక్ సర్దార్ గౌస్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీలో, భాకరాపేట, పలు గ్రామాలలో వేకువ జామునే పింఛన్ ప్రతి ఇంటి తలుపు కొట్టి అధికారులతో మమేకమై తెలుగు తమ్ముళ్లు గ్రామపంచా యతీలో అర్హులైన ప్రతి అవ్వ తాతలకు వికలాంగులకు పింఛన్ మా చేత ఇప్పించడం మా కూటమి పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు మాకు ఇచ్చిన అపూర్వ గౌరవం అని కూటమినేతల పండు గ వాతావరణం అంటూ ఆనంద వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, తుర్ర ప్రతాప్ నాయుడు, నరసింహులు నాయుడు, వెంకట్రామయ్య నాయుడు, భాకరాపేట యూత్, గ్రామ పంచాయతీ సిబ్బంది వీఆర్వో నాని తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు

**నరేంద్ర మోడీకి మాదిగ మందకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు**
**బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు కోడి మూర్తి శ్రీరాములు**




పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణలో మాదిగల విశ్వరూప మహాసభలలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన మాట నిలుపుకొన్న నరేంద్ర మోడీకి మందకృష్ణ మాదిగకి హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడిమూర్తి శ్రీరాములు మాట్లా డుతూ గురువారం బిజెపి కార్యాలయంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులు ధర్మాస నం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పుకిచ్చిన రాష్ట్రాలకు వర్గీకర ణపై అధికారాన్ని ఇచ్చిన సందర్భంగా దీనికి కృషి చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మందకృష్ణ మాదిగ కి బిజెపిపార్టీ ఆఫీసు నందు వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగినది జరిగింది

# పిల్లల పెరుగుదలకు తల్లిపాలు ముఖ్యం

## సిడిపిఓ రాజేశ్వరి



జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్:జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మైలవరం మండలం దొమ్మర నంద్యాల అంగన్వాడిసెంటర్ నందు తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జమ్మల మడుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ రాజేశ్వరి తెలియజేశారు. కార్యక్రమంలో మైలవరం సెక్టార్ సూపర్వైజర్ గౌసియాబీ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన పౌష్టికాహార విలువలను తెలియజేశారు. అనంతరం హెల్త్డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను, వారు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలను గర్భవతులకు బాలింతలకు తెలియజేశారు. కార్యక్రమంలో సుమన్ నంద్యాల అంగన్వాడి వర్కర్లు రమణమ్మ, సరళాదేవి, సుజాత, సుగుణ, లక్ష్మి, ఆరోగ్య శాఖ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

# మినీ గోకులాలకు దరఖాస్తు చేసుకోండి

కురబలకోట మేజర్ న్యూస్ : ఆవులషెడ్లు కావాల్సినవారు దరకాస్తు చేసుకోవాలని కురబలకోట పశువైద్యాధికారి నవీన్ తెలిపారు.రైతులు వ్యవసాయంతో పాటు పాడితో అనుసంధానమైనప్పుడే ఆర్ధిక పరిపుష్టి చెందగలరని అన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆవులకు 90 శాతం సబ్సిడీతో ఆవులషెడ్లను మంజూరు చేసిందన్నారు. గొర్రెలు,మేకలు పెంచుకునే వారికి 70 శాతం సబ్సిడీతో షెడ్లను మంజూరు చేస్తుందన్నారు.కోళ్లను పెంచుకునే వారికి కూడా 70 శాతం సబ్సిడీతో షెడ్లను కట్టుకోవచ్చని ఆయన తెలిపారు. కావాసినవారు వెంటనే దరకాస్తు చేసుకోవలనని ఆయన తెలిపారు. వ్యవసాయంతోనే కాక పాడి, గొర్రెల, మేకల పెంపకంతో రైతులు ఆర్థికంగా ముందుకు పోగలరని ఆయన కోరారు.

# కల్తీ ఆహారంపై సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో కల్తీ ఆహారంపై సర్టిఫికెట్ కోర్సు వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధీర ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ .బి. శ్రీనివాసులు మాట్లాడుతూ కల్తీ ఆహార పదార్థాలను ఆహారం గా తీసుకుంటే క్యాన్సర్ వంటి ప్రమాదం ఉంటుందని వివరించారు. కోర్స్ కోఆర్డినేటర్ ఎల్. సుధీర మాట్లాడుతూ పండ్లు కూరగాయలు వండిన ఆహారాలలో ఎక్కువ కల్తీ జరుగు తుందని, దీనిని గుర్తించే పద్ధతులు తెలుసుకొని అటువంటి ఆహారాలకు దూరంగా ఉండాలని, కల్తీ ఆహారం వలన మరణాలు సంభవిస్తాయని, ఎంతో మంది రకరకాల వ్యాధుల బారిన పడి నరకయాతన అనుభవిస్తున్నారని వివరించారు. ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2006లో తీసుకువచ్చారని వివరించారు. ఈ కోర్స్ ద్వారా విద్యార్థులు నాణ్యమైన ఆహారం తీసుకునే పద్ధతులు నేర్పిస్తామని తెలియజేశారు. డాక్టర్ సి. బాలనారాయణ మాట్లా డుతూ కలుషితమైన ఆహారము తాగునీరు కారణంగా గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధమైన 200 రకాల వ్యాధులు వస్తాయని వివరించారు. కార్యక్రమంలో జువాలజీ హెచ్ఓడి డాక్టర్. యు. శ్రీనిత, రెడ్డమ్మ , ప్రవళిక విద్యార్థులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ బాల బాలికల జట్టు క్రీడాకారుల ఎంపికలు

పులివెందుల మేజర్ న్యూస్ ఈ నెల 17 ,18 ,19 తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ కొరకు ఉమ్మడి కడప జిల్లా బాల బాలికల జట్టు క్రీడాకారుల ఎంపికను నిర్వహిస్తున్నట్లు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటి మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 4వ తేదీన ఉదయం 10 గంటలకు ఎంపికలు జరుగనున్నట్లు సాఫ్ట్బాల్ అసోసి యేషన్ ఎంపిక కమిటీ పేర్కొంది. 1-1-2007 పైన జన్మించిన బాలబాలికలు అర్హులు. క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డుతో హాజరు కావలెను. ఎంపికలను కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రె టరీ జేసునాద్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, సెలక్షన్ ఆర్గనైజర్ సెక్రె టరీ జగదీశ్వరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, సభ్యులు గంగులయ్య పర్యవేక్షిస్తారు. వివరాలకు 9160717337 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

# అతిథి అధ్యాపకుల నియామకానికి ఆహ్వానం

**వేంపల్లె మేజర్ న్యూస్:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులకు గాను అతిథి అధ్యాపకుల నియామకానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు ఆహ్వానం పిలిచారు. ఈనెల 5న సోమవారం ఉదయం 10 గంటలకు డెమో ద్వారా నియామకాలు చేపట్ట నున్నట్లు వెల్లడించారు. ఈ నియామకం కోసం సంబంధిత సబ్జెక్టుల్లో పిజి నందు 55 శాతం ఉత్తీర్ణత కలిగిండాలన్నారు. మాస్టర్ డిగ్రీ, పీహెచ్డి కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. సంబంధిత విద్యార్హత ధృవపత్రాలతో హజరు కావాలని కోరారు. కంప్యూటర్ అప్లికేషన్, కామర్స్ సబ్జెక్టుల్లో ఖాళీగా ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# నీటిలో గంబుషియ చేపలు విడుదల

## మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



పులివెందుల మేజర్ న్యూస్ ఈనెల 1వ తేదీ నుంచి ఆగస్టు 30 తారీఖు తేదీ వరకు జరిగే స్టాప్ డయేరియా ప్రోగ్రాం లో భాగంగా గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు చందమామ డాబా వెనుక వైపు నిలువ ఉన్న వర్షపు నీటిలో గంబుషియా చేపలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వి.వరప్రసాద్ మున్సిపల్ కమిషనర్ జి రమణారెడ్డి నీటిలో వదలం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి, శుక్రవారం డ్రై డేగా పాటించాలని, ఇంటి చుట్టు పక్కల మొక్కలను కంపచెట్లను తొలగించుకోవాలి, కాలువలో చెత్తలు వేయరాదు, ఆరుబయట మలవిసర్జన చేయరాదు ప్రోత్సహించరాదు, తాగు నీరు వేడి చేసి తాగునీరుగా ఉపయోగిం చుకోవాలి, నిల్వగల ఆహార పదార్థాలను వినియోగించరాదు ఇంటి బయట కొబ్బరి చిప్పలు టైర్లు నీరు నిల్వ ఉండే అవకాశం గల వస్తువులను తొలగిం చాలి, తినే తిండి పదార్థము లు వాటిపైన తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించి సీజనల్ వ్యాధులనుండి తమను తమ రక్షించుకోవాలని తెలుపడం జరిగినది మున్సిపల్ కమిషనర్ జి రమణ రెడ్డి మాట్లాడుతూ వార్డు శానిటేషన్ సెక్రటరీ, అడ్మిన్లకు, ప్లానింగ్ సెక్రటరీలకు ఈ వర్షాకాల సీజన్లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటే మనం సీజనల్ వ్యాధుల నుండి కాపాడు కొనగలము అవగాహన కల్పించి ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొన వలనని పట్టణంలో ఎక్కడైనా తాగునీరు మురికినీటిలో కలుషితమైన ప్రదేశా లను గుర్తించి వెంటనే సంబంధిత సిబ్బందికి తెలియ జేయగలనని మున్సిపల్ కమిషనర్ జి. రమణారెడ్డి తెలపడం జరిగినది. కార్యక్రమం నందు సానిటరీ ఇన్స్పెక్టర్ టీ. మురళీధర్ సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది

# శ్రీ గంగమ్మ తల్లి జాతరకు విచ్చేసిన ముక్కా సాయివికాస్ రెడ్డి



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం, రామక్కపల్లి హరిజనవాడ గ్రామ ప్రజలు ఆహ్వా నం మేరకు శ్రీ గంగమ్మ తల్లి జాతరకు విచ్చేసి, అమ్మవారిని దర్శించుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కాసాయి వికాస్ రెడ్డి హాజరయ్యారు, అనంతరం గ్రామ ప్రజలు తీర్థప్రసాదాలు అందజేసి సాయి వికాష్రెడ్డికి శాలు వాలను కప్పి పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పోలి జగదీశ్వర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ చుండు ఈశ్వర్నాయుడు, కర్ణం రాజానాయుడు, పోతినేని భరత్,భీమిశెట్టి నారాయణ, ఆకేపాటి సుధాకర్ రెడ్డి, వర్ధనగారి ప్రసాద్, కుప్పాల రామకృష్ణ, మల్లికార్జున, పోలు ప్రేమ కుమార్, కొండేటి చెంగయ్య, భీమిశెట్టి నారాయణ, కొత్తపేట శివయ్య ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పుర పరిపాలన శాఖ**
**ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన**

**Short Tender Notice No. 12 to 15/2024-25/E1,** **Dt: 01-08-2024**

పులివెందుల పురపాలక సంఘము నందు అభివృద్ధి పనులకు సంబంధించి దిగువ తెలిపిన మేరకు ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు కోరడమైనది.

| వ. నెం | టెండరు నోటీసు | పనుల సంఖ్య నెం | అంచనా మొత్తము |
|---|---|---|---|
| 1. | Short tender notice No. 12 to 13/2024-25 General Funds | 2 | రూ. 9.13 లక్షలు |
| 2. | Short tender notice No. 14/2024-25 State Government Funds | 1 | రూ. 4.50 లక్షలు |
| 3. | Short tender notice No. 15/2024-25 General Funds | 1 | రూ. 5.80 లక్షలు |

**For Sl. No. 1 & 2**
బిడ్ డాక్యుమెంటు డౌన్లోడింగ్ ప్రారంభపు తేది: 01-08-2024 రా.09.00గం,
బిడ్ డాక్యుమెంటు డౌన్లోడింగ్ ముగింపు తేది. 08-08-2024 మ.3.30గం,
బిడ్స్ స్వీకరణ చివర తేది. 08-08-2024. మ. 3.30 గంటలకు
బిడ్స్ తెరుచు తేది. 08-08-2024 సా.4.30 గంటలకు
**For Sl. No. 3**
బిడ్ డాక్యుమెంటు డౌన్లోడింగ్ ప్రారంభపు తేది: 01-08-2024 రా 09.00గం,
బిడ్ డాక్యుమెంటు డౌన్లోడింగ్ ముగింపు తేది. 16-08-2024 మ.3.30 గం,
బిడ్స్ స్వీకరణ చివర తేది. 16-08-2024. మ. 3.30 గంటలకు
బిడ్స్ తెరుచు తేది. 16-08-2024 సా.4.30 గంటలకు
తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ అంటే www.ap.eprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్. 9866556185.

**కమిషనరు**
**పులివెందుల పురపాలక సంఘము**

# స్కౌట్ విద్యార్థులు రోల్ మోడల్‌గా ఎదగాలి

ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ డే సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి



రాయచోటి, మేజర్‌న్యూస్: స్కౌట్ విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకుని రోల్ మోడల్ గా ఎదగాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. గురువారం ఉదయం అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండల కేంద్రంలో స్కౌట్ విద్యార్థులు, అధికారులతో కలిసి ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ డే వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా ప్రపంచ స్థాయి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి స్కౌట్స్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. స్కౌట్స్ అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా గైడ్ విద్యార్థినిలు ప్రదర్శించిన స్కౌట్ కలర్ పార్టీ పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా ట్రెజరర్ మార్ల ఓబుల్ రెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, గైడ్ కెప్టెన్ హేమలత, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ముర్రుపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టం

## కలెక్టర్ లోతేటి శివశంకర్



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: ముర్రుపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని కలెక్టర్ లోతేటి శివశంకర్ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం కడప సర్వజన నందు నిర్వహించిన తల్లిపాల వారోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత పోస్టర్లను ఆవిష్కరించారు. అయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు సంజీవినితో సమానమన్నారు., ప్రతి తల్లి కనీసం 9 నెలలు బిడ్డలకు పాలు ఇవ్వవలెనని, ప్రసవమైన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించవలెనన్నారు. ముర్రుపాలు శిశువుకు నిమోనియా, అతిసార వ్యాధి వంటి వ్యాధులు రాకుండా కాపాడుతుందని, తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.నాగరాజు తల్లిపాల వారోత్సవం ఆగస్టు 1వ తేదీ నుండి ఆగస్టు 7వ తేదీ వరకు ప్రతి గ్రామము నందు సమాజ ఆరోగ్య అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు, ఆశలు, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు అంగన్వాడి సెంటర్ నందు గ్రామ ఆరోగ్య సెంటర్ (విలేజ్ హెల్త్ క్లినిక్) నందు తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భవతులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమములు నిర్వహిస్తారు అని చెప్పారు. సమావేశమునకు వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ వై శ్రీనివాసులు, డి.ఐ.ఓ రిమ్స్ మెడికల్ కాలేజీ, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సూపెరింటెండెంట్స్, నర్సింగ్ స్టాఫ్ ప్రసవమైన తల్లులు హాజరైనారు.

# సంక్షేమం అందిస్తాడు అభివృద్ధి చేస్తాడు

మొదటిపేజీ తరువాయి




గడికోట సుధాకర్ రెడ్డి, మండల టిడిపి కార్యనిర్వాహ కార్యదర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, ఇసుకపల్లి వెంకట సుబ్బా రెడ్డి, నిమ్మకాయల రమణారెడ్డి, నిమ్మకాయల మల్లికార్జున్ రెడ్డి, గోపాల్, రవి, కృష్ణయ్య, శివ శంకర్ రెడ్డి, గోటూరు టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య యాదవ్, అక్కి నరసింహ యాదవ్, కృష్ణయ్య యాదవ్, కొత్తపల్లి ఓబులేష్ యాదవ్, రమణారెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పుల చిట్టిబాబు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దూరి సురేష్, కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు, మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షులు నాగసుబ్బారెడ్డి, కడప పార్లమెంటు బిసి కార్యదర్శి ఇరగబోయిన హరిక్రిష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని వివరించారు. ట్రాఫిక్ ఇనస్పెక్టర్ ఏ.సురేష్ రెడ్డి మాట్లాడుతూ వేగంగా వెళ్లే వాహనాలతో రోడ్లు భారీగా నిండిపోయాయి, ప్రమాదాలకి గురయ్యే అవకాశాలు కూడా చాలా ఎక్కువ కనుక హెల్మెట్ ధరించడం చాలా ప్రాముఖ్యమైనదని, తలకు గాయాలు తగ్గించడంలో కళ్లను రక్షించుటంలో, చల్లని గాలి నుండి కాపాడటంలో, జరీనామాల నుండి రక్షించటంలో సహాయపడుతుందని వివరించారు. ఉమెన్ సేఫ్టి యాప్ ద్వారా భద్రత కల్పించుకోవచ్చుని, మంచి ప్రవర్తన అనేది జీవితంలో చాలా ప్రాముఖ్యమని వివరించారు. వైస్ ప్రిన్సిపల్ యల్. సుధీర మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలను నడుపుతూ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. డా. సి.బాలనారాయణ మాట్లాడుతూ మన భద్రత, మనపై ఆధారపడిన వారి కోసం హెల్మెట్ ధరించాలని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ పి.వో డాక్టర్ యు.శ్రీనిత మాటాడుతూ సేఫ్టీ ఫస్ట్ హెల్మెట్ మస్ట్ అని నినాదాన్నిస్తూ హెల్మెట్ ధరించడం వలన తలకు,మెడకు రక్షణ లభించడం,దుమ్ము ధూళి కీటకాలు, ఇతర వాహనాల వేగానికి ఎగిరిపడే చిన్న చిన్న రాళ్ల నుంచి,వేసవి కాలంలో ఎండ నుంచి కాపాడు కోవచ్చుని వివరించారు. అనంతరము ఎలక్షన్ డ్యూటీలో పాల్గొన్న వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ టు పి.ఓ ఎన్. శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్. ఎస్.సుగుణ డాక్టర్.కె విజయలక్ష్మి, ఇతర అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే చంద్రన్న ధ్యేయం - చమర్తి

మొదటిపేజీ తరువాయి



ఒంటిమిట్టలో పర్యటించిన ఆయనకి స్థానిక ఒంటిమిట్ట నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కల్లుగీత కార్మిక రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,ఒంటిమిట్ట శివారెడ్డి, భోగ శంకరయ్య,మామిళ్ల శ్రీహరి, బొడిచర్ల శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ ఓబినేని సుబ్బమ్మ, మోదుగుల నరసింహులు, పామూరు సుబ్రహ్మణ్యం,రాచపల్లి చౌడయ్య,సాలాబాదు లక్ష్మీరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, రఘురామిరెడ్డి,తెలుగు యువత వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతాహారం

మొదటిపేజీ తరువాయి

మంచి సామాజిక వనరుగా మన పిల్లలు తీర్చిదిద్దా లంటే.. ఆరోగ్యకరమైన, బలవర్ధక ఆహార విలువలున్న తల్లిపాలను ప్రతితల్లి పుట్టిన పిల్లలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తల్లులకు వివరించారు. శిశు మరణాల నియంత్రణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ విస్తృత ప్రచారం చేపట్టిందని.. అందులో భాగంగా ఏటా ఆగస్టు మొదటి వారాన్ని ప్రపంచ తల్లిపాల వారోత్సవంగా 1992లో ఐక్యరాజ్య సమితి నిర్దేశించింది. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడంతో తల్లీబిడ్డ మధ్య అను బంధం పెనవేసుకుంటోంది. అంటూ.. ఈ వరోత్సవాల్లో తల్లిపాల విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేయనున్నారన్నారు. అందులో భాగంగా.. జిల్లాలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో అవగాహన పెంచడం జరుగు తోందన్నారు కార్యక్రమానికి హాజరైన తల్లులకు జిల్లా కలెక్టర్ బ్రెడ్లు, పండల్ రసం, బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటపతి, ఆర్డీ ఎపివివిపి శ్రీనివాసులు, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, డిఎహెచ్ఓ డా. నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.సురేశ్వర్ రెడ్డి, రిమ్స్ ప్రిన్సిపాల్ డా.సురేఖ, నర్సింగ్ సూపరింటెండెంట్ మధురీ లత, పీడియా ట్రిసియన్ డా.వంశీ, వైద్యవిద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్‌కు ఫిర్యాదు



వేంపల్లె, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ వెంకట సుబ్బయ్య ప్రోటోకాల్ ఉల్లంఘించారని పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణ తేజ ఆరోపించారు. ఈ మేరకు గురువారం కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లోతేటి శివశంకర్ కు వినతిపత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. గత దశాబ్దాల కాలం నుంచి ఇంతవరకు ఇలాంటి తప్పు జరగలేదని, శ్రావణ మాసం ఉత్సవాలకు సంబంధించి ప్రచార గోడ పత్రాల్లో, ఆహ్వాన పత్రికల్లో దేవస్థానం పాలక మండలి ఛైర్మన్, సభ్యుల వివరాల ప్రస్తావన లేకపోవడం అవమానకరమని ఫిర్యాదులో పేర్కొన్నారు. అత్యంత వైభవంగా జరిగే ఈ ఉత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంటే అందుకు పాలక మండలి సభ్యులు బాధ్యత వహించాల్సి వస్తుందని, కేవలం గండి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ నిర్వహణలో జరుగుతున్నట్లు ఆహ్వాన, గోడ పత్రాల్లో ప్రచారం చేయడం శోచనీయమన్నారు. ఈ విషయంపై అసిస్టెంట్ కమిషనర్ ను వివరాలు అడగగా సమాధానం చెప్పకపోవడం బాధాకరమన్నారు. అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని ప్రస్తుతం ఎందుకు అనుసరించడం లేదని వివిధ వర్గాల ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయని కలెక్టర్ కు ఆయన వివరించారు. గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ వెంకట సుబ్బయ్య పై విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పెంచిన సామాజిక ఫించన్లతో పేదల కళ్ళల్లో ఆనందం

## మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి



వేంపల్లె మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెంచిన సామాజిక పింఛన్ల తో పేదల కళ్ళల్లో ఆనందం వెల్లువిరిస్తుందని తెలుగు దేశం పార్టీ పులివెందుల ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్సీ ఎం.రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక శ్రీరామనగర్ ప్రాంతానికి హాజరై సామాజిక ఫించన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన చేతుల మీదుగా వృధ్యాప్త, వికలాంగ, వివిధ సామాజిక పింఛన్ నగదు మొత్తాన్ని లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో టిడిపి కూటమి చెప్పిన విధంగా సామాజిక ఫించన్ రూ. 4 వేలు, వికలాంగులకు రూ. 6 వేలు అందిస్తామన్నారు. ఇచ్చిన హామీ మేరకు టిడిపి కూటమి ప్రభు త్వం లబ్ధిదారులకు పెంచిన ఫించన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం తమ ప్రాంతంలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ సమస్యలపై స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఓ దివిజ సంపతి, ఈఓ సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

### గిడ్డంగివారిపల్లి చెరువు పనులు పూర్తి చేస్తాం

మండలంలోని గిడ్డంగివారిపల్లి చెరువు 70 శాతం మేర పనులు పూర్తి కాగా మిగిలిన 30 శాతం పనులు పూర్తి చేస్తామని బిటెక్ రవి తెలిపారు. నిలిచిన పనులు పూర్తి అయ్యేందుకు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామన్నారు. చెరువుకు సంబంధించి అవినీతి జరిగింటే వెంటనే రికవరీ చేసి చెరువు నిర్మాణానికి ఉపయోగిస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేతలు జయరామిరెడ్డి, రామగంగిరెడ్డి, ఎన్ఎస్ దర్బార్, శేషారెడ్డి, నాయకులు మల్లికార్జున, మడక శ్రీను, డక్కారమేష్, వేమాకుమార్, మారుతి, బిజెపి నేతలు సుష్మా, గాలి హరిప్రసాద్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# వృద్ధులకు వరం ఎన్టీఆర్ భరోసా పింఛన్

## ముక్కా సాయి వికాస్ రెడ్డి



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం, టి.కమ్మపల్లి పంచాయతీలలో ఇంటిం టికి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొన్నారు, పంచాయతీ సెక్రటరీ రామసుబ్బయ్యతో కలిసి పెన్షన్లను అంద జేసి, ముఖ్యమంత్రి ఉదయం 6 గంటలకే అర్హులందరికీ పెన్షన్ అందజేయ డం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ జగదీశ్వర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ చుండు ఈశ్వరయ్య నాయుడు, పోలు ప్రేమ కుమార్, వర్ధన గారి ప్రసాద్, కుప్పాల మల్లికార్జున, కొండేటి చెంగయ్య, ఎన్డీఏ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటోకి ఆరు దాటితే అడిగినంత ఇవ్వాల్సిందే

## నిర్ణయిత రేటు బోర్డ్ పెట్టాలంటున్న ప్రయాణికులు

ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: కొర్లకుంట క్రాస్ నుండి చుట్టుపక్కల పల్లెలకు వెళ్లాలంటే పగలవాకర్ ఎటు ఆరు గంటల సమయం దాటితే ఆటో రావాలంటే అడిగినంత ఇవ్వాల్సిందే లేదంటే ఆటో సోదరులు ప్రయాణికులను గమ్యానికి చేర్చకుండా మొరాయించడం మామూలుగా మారింది ధరణి నియంత్రణపై పోలీసు వారిని వివరణ కోరగా త్వరలోనే ప్రయాణికులకు కళాశాల విద్యార్థులకు గర్భవతులకు అసౌకర్యంగా ఆటో కార్మికులు చెబుతున్నా రేట్లు నియంత్రించడం పోలీస్ వారి నిర్ణీత రేట్లు బోర్డు ఏర్పాటు చేస్తామని ఎస్సై చిన్న పాపయ్య తెలిపారు

# ఆర్వో ప్లాంట్‌కు మరమ్మతు చేపట్టాలి

## టిడిపి ఎస్ఎఫ్ఐ నాయకులు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠం మండలంలోని కస్తూర్బా గాంధీ హైస్కూల్‌లో ఆర్వో ప్లాంటు పనిచేయక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాయకులు గండి సునీల్ కుమార్ తెలిపారు. గురువారం ఎస్.ఎఫ్.ఐ నాయకులు, టిడిపి మండల నాయకులు బంకు శ్రీను తో కలిసి ఆర్వో ప్లాంట్‌ను మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా టిడిపి మండల నాయకులు శ్రీయపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి (బంకు శీను) మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాల విద్యార్థులందరూ పేద విద్యార్థులని వారికి ప్రభుత్వం ే మౌలిక సదుపాయాలను అందించాలని అక్కడ ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని వారన్నారు. పాఠశాలకి నా వంతు కృషిగా 20 కుర్చీలను ఇస్తానని వారు అన్నారు. ఆర్వో ప్లాంట్ విషయాన్ని ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. అనంతరం ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో ఆర్వో ప్లాంట్ చెడిపోయి చాలా రోజులు అవుతుందని బయట నుండి నీరు తెచ్చు కోవాల్సిన పరిస్థితి వస్తుందని, ఈ సమస్యను పైఅధికారుల దృష్టికి పాఠశాల సిబ్బంది తీసుకు పోయినప్పటికీ ఇంతవరకు స్పందన లేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు రాజశేఖర్, నాయకులు అరవింద్, దేవపాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు బిజెపి స్వాగతిస్తుంది

## పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బిజెపి నాయకులు పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. గురువారం రాజంపేటలోని బిజెపి కార్యా లయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును దానిని బిజెపి స్వాగతిస్తుందని అన్నారు. అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగింది. అలుపెరుగని పోరాటయోధుడు మంద కృష్ణ మాదిగకి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టిహరిప్రసాద్ రైల్వే కోడూర్ అసెంబ్లీ కోకన్వీనర్ గాజుల శ్రీనివా సులు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ పాపయ్య బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బిజెపి నాయకులు రెడ్డయ్య లక్ష్మీనారాయణ జె చిన్నయ్య నరసింహులు పాల్గొన్నారు

# వేతనాలు అందజేయాలి



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు వేతనాలు అందేలా చూడాలని, సమస్యలు పరిష్కరించాలంటూ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ మహిళా కార్మికులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికువిన్న వించుకొన్నారు. పీలేరులో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రి తొలిసారిగా సందర్శించారు. ఆయనకు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. స్పందించిన ఎమ్మెల్లే వెంటనే సంబందిత కాంట్రాక్టర్ ను పిలిచి వారికి వేతనాలు సరైన సమయానికి ఇవ్వకపోతే గట్టిగా చర్యలు ఉంటాయన్నారు. ఆసుపత్రి ఆవరణలో పోలీస్ చెక్ పోస్ట్ కావాలని వైద్యులు కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడతానని అన్నారు. ప్రభుత్వ ఆసు పత్రి అభివృద్ధికు సంబందించిన ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్నం నుండి ఆసుపత్రిలో వైద్యులు ఉండరని నా దృష్టికి వచ్చిందని సమయ పాలన పాటించి, రోగులకు అన్నివేళల్లో వైద్యులు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణలో సమస్యలు మా వరకు రాకుండా చూసే బాధ్యత వైద్యులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గజనసేన పార్టీ ఇంచార్జ దినేష్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి బాబు రెడ్డి. సూపర్డెంట్ డా : చంద్రశేఖర్, డా : ఈశ్వర్ సురేంద్ర, డా : భారతి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు జైళ్ల కంటే అధ్వానంగా ఉన్నాయని, వసతి గృహ విద్యార్థులు నిత్యం సమస్యలతో సతమతమవుతున్నారని కూటమి ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం కడప కలెక్టరేట్ ఎదుట వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందో ళన చేపట్టారు ఈ సందర్భంగా జయవర్ధన్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులను ఎన్ని ప్రభుత్వాలు మారినా పట్టించుకోవడం లేదని విమర్శించారు హాస్టల్ విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలే సారని మండిపడ్డారు గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న హాస్టల్ విద్యార్థుల కాస్మోటిక్ మెస్ చార్జీలను వెంటనే విడు దల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి డిఆర్ఓకు వినతి పత్రం ఇచ్చారు.

# ఎస్సీ ఎస్టీ వర్గీకరణను స్వాగతిస్తున్నాం

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాము



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండల దళిత నాయకులు ఎమ్మార్పీఎస్ ఈరి బాల జోజి మాట్లాడుతూ 30 ఏళ్ల నాటి పోరాట నిరీక్షణ నేటికీ సకకారమైనదని పేర్కొన్నారు మందకృష్ణ మాదిగ నాయకత్వం చరిత్రలో నిలిచిపోవాలని పేర్కొన్నారు ఈ వర్గీకరణ సమర్ధవంతమైనదని దీనిపై రాష్ట్ర ప్రభుత్వంకు అధికారం కలిపిస్తూ ఆదేశాలు జారీ చేసిన సుప్రీంకోర్టు దళిత నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీలర్ సగిలి రాయప్ప రిటైర్డ్ ఎంఈఓ బాల సుందరం రిటైర్డ్ ఆర్మీ సగిలి ప్రసాద్ గుడిమే సునీల్ (గుడిమే రామ మోహన్ ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షులు) ఓ మార్కు (టీడీపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఓ సత్యం.) ఓ తిమోతి ఓ సూరి బాబు ఓసూరి బాలజోజి పగిలి దిలీప్ సగిలి చిరంజీవి తలారి నరసింహులు ఓ సూరి జేమ్స్ ఓ సూరి రమేష్ పిడతల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తులసి రెడ్డి సేవలు అమోఘం

## మదనపల్లి కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కితాబు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నర్రెడ్డి తులసి రెడ్డి అందించిన సేవలు అమోఘమని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కితాబునిచ్చారు.గురువారం తులసి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వేంపల్లిలోని ఆయన నివాసంలో ఎస్.రెడ్డి సాహెబ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో సమర్ధవంతంగా పనిచేశారన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీల స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రాజకీయాల్లో ఎంతో హుందా తనం కలిగిన నాయకుడు,అందరినీ ఆప్యా యంగా పలకరించే మనస్తత్వం కలిగిన తులసి రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుక లు మరెన్నో జరుపుకోవాలని, కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు అలంక రించాలని ఆకాంక్షించారు.

# టిడిపి ప్రభుత్వంలోనే జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు

**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**మంత్రిని సన్మానించిన అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ కార్యవర్గ సభ్యులు**



రాయచోటి, మేజర్ న్యూస్:: అన్నమయ్య జిల్లా నూతన ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులు గురువారం నాడు రాయచోటిలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులు మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి విన్నవించారు. అందుకు మంత్రి స్పందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారాదులుగా పనిచేసే జర్నలిస్టుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. టిడిపి ప్రభుత్వంలోనే జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. కరోనా సమయములో విధి నిర్వహణలో ఉండి మృతి చెందిన జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందేటట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబాలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి శ్రీనివాసులు, కార్యదర్శి కొండూరు రవి ప్రకాష్ రాజు, గౌరవ సలహాదారులు రెడ్డయ్య, గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు, ఉపాధ్యక్షులు శీను, అహ్మద్ భాషా, అస్లాం, సంయుక్త కార్యదర్శులు నారాయణ, మణికంఠ, ఆర్గనైజర్ సెక్రెటరీ బిటెక్ శివ, కోశాధికారి రెడ్డి ప్రసాద్, కార్యవర్గ సభ్యుల తోపాటు మీడియా సోదరులు రషీద్, బ్రహ్మానందరెడ్డి, బిలాల్‌లు పాల్గొన్నారు.

# పరుగులు తీసిన కృష్ణా జలాలు

మొదటిపేజీ తరువాయి



వ్యక్తం చేస్తున్నారు.ఈ కాలువ పరిధిలోని పంట పొలాలకు ఈ సీజన్ పూర్తి అయ్యేంతవరకు సాగునీరు విడుదల చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.ఇంకా పూర్తిస్థాయిలో ఈ కాలువకు 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామన్నారు. రాజుపాళెం,ప్రొద్దుటూరు, చాపాడు మండలాల్లోని 18, 452 వేల ఎకరలకు ఈ కాలువ ద్వారా సాగునీరు అందిస్తారు. చాపాడు కెసి ప్రధాన కాలువ నుండి 6 ఉపకాలువలు,72 తూములు ఉన్నాయి. 40.5 కిలోమీటర్ల పొడవులో ఈ కాలువను నిర్మించారు.చెన్నమరాజుపల్లె, నాగయ్యపల్లె, మడూరు,నాగులపల్లె, పల్లవోలు చెరువులు ఈ కాలువ పరిధిలోకి వస్తాయి.ఒక్కో చెరువుకు230 ఎకరల ఆయకట్టు ఉంది. ఇప్పటికే కుందూపరివాహక ప్రాంతంలోని గ్రామాల రైతులు ముందస్తుగా వరి నారు మడులు సిద్ధం చేసుకొని వరి నాట్లు వేశారు. చాపాడుకెసి కాలువ పరిధిలోని రైతులు కూడా ఈ సాగు నీటితో వరి పంటసాగు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.అయకట్టుపరిధిలో వరి పంటతో పాటు పత్తి ఇతర పంటలను సాగు చేసేందుకు అనుకూలంగా మారింది.

# జూనియర్ సాఫ్ట్ బాల్ బాల బాలికల జట్టు ఎంపికలు

రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్: ఈనెల 17, 18, 19 తేదీలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ కొరకు ఉమ్మడి కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటి మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 4వ తేదీన బాల బాలికల జట్టు ఎంపికలు జరుగునని ఉమ్మడి కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొన్న దలచిన వారు 1-1-2007 పైన జన్మించి ఉండాలన్నారు. ఎంపికకు పాల్గొన్న క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు తీసుకొని రావాలన్నారు. ఎంపికలలో కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జేసునాద్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, సెలక్షన్ ఆర్గనైజర్ సెక్రెటరీ జగదీశ్వరయ్య, మనోహర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ రాముసుబ్బారెడ్డి, సభ్యులు గంగులయ్య పాల్గొననున్నారు.

# గండి ఈఓ వెంకటసుబ్బయ్యపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్ : శ్రావణమాస ఉత్సవాలలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు ప్రోటోకాల్ ఉల్లంఘన చేశారని గండి ఈఓ వెంకటసుబ్బయ్య పై గురువారం కలెక్టర్ శివశంకర్ కు చైర్మన్ కావలి కృష్ణతేజ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గోడ పత్రాలు, ప్రచార పత్రాల్లో చైర్మన్, పాలకమండలి సభ్యుల వివరాలు లేకుండా కేవలం అసిస్టెంట్ కమిషనర్ నిర్వహణ పేరుతో అవమానపరిచారన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున జరిగే శ్రావణ మాస ఉత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంటే పాలకమండలి సభ్యులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. శ్రావణమాస ఉత్సవాలలోపు గండి ఈవో ను విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శివశంకర్ లోతేటికి చైర్మన్ కావలి కృష్ణ తేజ విజ్ఞప్తి చేశారు.

# మెగా రక్తదాన శిబిరం

**పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు**



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని శ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం 15 వ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమం నిర్వాహకులు మూలి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరం కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రారెడ్డి (బీటెక్ రవి) సతీమణి లత పాల్గొన్నారు. ఈ వృద్ధాశ్రమానికి మా రెడ్డి లత 50,000 వేల రూపాయలు చెక్కును వారికి అందజేశారు. అలాగే రక్తదాన శిబిరంలో రక్తదానం ఇచ్చు వారికి ఫ్రూట్ జ్యూస్ ఆమె అందజేశారు. అలాగే పట్టభద్రుల శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి తనయుడు సాయి శ్రీనివాసరెడ్డి రక్తదాన శిబిరంలో రక్తదాతలను అభినందించారు. అలాగే. వైకాపా నాయకులు బలరాం రెడ్డి, ఓవిఆర్ నాగార్జున రెడ్డి,మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రామచంద్రా రెడ్డి, డీవీ కొండారెడ్డి, వీరందరూ కూడా రక్తదానం చేయు స్టూడెంట్‌ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైయస్ఆర్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ రేవతి, ఈ రక్తదాన శిబిరం లో జె ఎన్ టీ యూ, లయోలా, కడప కేఎస్ ఆర్ఎం, ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల విద్యార్థులు, పులివెందుల ప్రాంత ప్రజలు దాదాపు 151 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.



# ఘనంగా తులసిరెడ్డి జన్మదిన వేడుకలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: 20 సూత్రాల కమిటీ, ఆర్టీసీ, జడ్పీ మాజీ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి 73వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ఆయన నివాస గృహంలో భారీ కేక్ కట్ చేసి అభిమానులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ నేతలు, ఆయా పార్టీ నాయకులు, ప్రముఖ వైద్యులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు శాలువ, పూలమాలలతో సత్కరించి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే కాంగ్రెస్ నాయకుడు వేమా నాగరాజు ఆధ్వర్యంలో అనాధవృ ద్ధులకు అన్నదానం చేశారు. పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ యువనేత ధృవకుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆయా పదవి కాలాల్లో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. 20 సూత్రాల కమిటీ చైర్మన్‌గా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేశారన్నారు. జడ్పీ ఛైర్మన్‌గా జిల్లా అభివృద్ధికి విశేష సేవలు అందించారన్నారు. పులివెందుల ప్రాంతాభివృద్ధికి తమ వంతు కృషి చేశారన్నారు. రాజకీయాల్లో మచ్చ లేని నాయకుడిగా, అందరివాడిగా, ఆయన పేరు సంపాదించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, శాంతక్రిష్ణ, చెన్నకేశవ, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, వేమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

మొదటిపేజీ తరువాయి



సంతోషంగా ఉందన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం సంవత్సరానికి మూడు సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఇవే కాక ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలోని 1వ వార్డు మాసపేట, అబ్బవరం, బాదం చెట్టువీధి, 4వ వార్డు కొత్తపల్లి, పాత రాయచోటి, మసీద్ వార్డు, కే. రామాపురం, ఎస్ ఎన్ కాలనీ, సంబేపల్లి గ్రామంలోని నామలగుట్ట హరిజనవాడ నందు లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డీవో రంగస్వామి, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ



రాయచోటి, మేజర్‌న్యూస్: ఈనెల 8వ తేదీన పాఠశాలలో నిర్వహించనున్న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు గురువారం ఉదయం 10 గంటలకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు సంబేపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలలో పాల్గొననున్న ఓటర్ల జాబితా పాఠశాలలో ప్రదర్శించామని అందులోని ఓటర్లపై అభ్యంతరాలు ఉంటే 5వ తేదీ ఒంటి గంట లోపల ప్రధానోపాధ్యాయులకు తెలపాలని ఆయన కోరారు. పాఠశాలలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తరగతికి ముగ్గురు చొప్పున మొత్తం 24 మంది ని పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులుగా ఎంపిక చేసుకోవడం జరుగు తుందన్నారు. అందులో ఒకరిని చైర్మన్ గాను, మరొకరిని వైస్ చైర్మన్ గాను అదే రోజు యాజమాన్య కమిటీ సభ్యులు ఎంపిక చేసుకోవడం జరుగుతుం దన్నారు.

# క్యాన్సర్‌ను తరిమేద్దాం

**ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మిద్దాం**
**ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవంలో**
**డాక్టర్ సి.రామాంజులరెడ్డి**




చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న క్యాన్సర్ మహమ్మారి భూతాన్ని తరిమేద్దాం ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మిద్దామని రామస్ శ్రీకర హాస్పిటల్ చైర్మన్ ఉపరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ సి రామాంజుల రెడ్డి తెలిపారు. గురువారము ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ అనే మహమ్మారి వయసుతో నిమిత్తం లేకుండా యువకులకు, మధ్య వయసు కలవారికి వ్యా పిస్తుందని ఆయన అన్నారు. ఎక్కువ శాతం ధూమపానం, మద్యపానం, కూల్ డ్రింక్స్ తదితర పానీయాలు తీసుకోవడం వల్ల అనేక మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని స్పష్టం చేశారు. అంతేకాకుండా అధికంగా నూనెలో వేయించిన తిను బండారాలు తీసుకోవడం వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే నివారించేందుకు సులభం అవుతుందని ఆయన అన్నారు. బ్రీతింగ్ ప్రాబ్లం వచ్చిన, దగ్గు ఆయాసం వచ్చిన వెంటనే సమీపంలోనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. బ్రీతింగ్ ప్రాబ్లం అధికంగా ఉన్నట్లయితే వెంటనే ఆత్యాధునిక పరికరాలైన బ్రాంస్కోకోస్కోపి, తురుకోస్కోపి, వంటి అత్యాధునిక పరికరాలచే త్వరితగతిన గుర్తించవచ్చునని తెలిపారు . క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాపాయం ఉండదని పేర్కొన్నారు. యువకులు విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులు కోరుకున్న కలలను సాకారం చేయాలని అని అన్నారు. చెడు అలవాట్లను దూరం చేసుకుంటే రోగాల నుండి బయట పడవచ్చునని సూచించారు. ఏ జబ్బునైనా ప్రాథమిక దశలోనే అంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార అలవాట్లను మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేనిపక్షంలో కొద్దిపాటి పొరపాటు జరిగిన కుటుంబం వీధిన పడే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించి మంచి ఆరోగ్యం పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్, సమిత సభ్యులు సునీత, వెంకటేశ్వర్లు, అరుణ, కామేశ్వరమ్మ, వెంకటరామరాజు, కిరణ్ ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అవ్వ తాతల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : ప్రతినెలా ఒకటో తారీఖున అవ్వ తాతలు సంతోషంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. గురువారము నగర పాలక పరిధిలోని 16వ డివిజన్లో నాయనవారి పల్లి కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అయిదు రోజుల నుండి వారం రోజులు ఇచ్చేవారని అన్నారు. నేడు ఆ పరిస్థితి నుండి కూటమి ప్రభుత్వంలో మొదటి రోజులోనే 93 శాతంకి పైగా పింఛన్‌లు పంపిణీ చేసి లబ్ధిదారుల ముఖంలో ఆనందం చూడటం జరుగుతుందని స్పష్టం చేశారు.ఆగస్టు 1వ తేదీ గురు వారం ఉదయం 5 గంటలకే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేయడం పెన్షన్ దారులు ఎంతో సంతోషపడుతున్నారని ఆయన అన్నారు. కమలాపురం నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, అధికారులు కలిసి ఉదయం 5 గంటలకు పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎటూరు రామచంద్రారెడ్డి,16 వ డివిజన్ ఇంచార్జ్ శంకర్, టిడిపి రాష్ట్ర మైనార్టీ ఉపా ధ్యక్షులు నజీర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు హర్షం

**వ్యక్తం చేస్తున్న దళిత ప్రజాసంఘాల నాయకులు**



బద్వేలు, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్నటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచారాలను కాలుస్తూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు గొడుగునూరు ప్రతాప్ మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం వల్ల ఎస్సీ వర్గీకరణ సాధించామన్నారు ఎస్సీ వర్గీకరణకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉద్యమ పోరాటాల వల్ల ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని అన్నారు ఉద్యమ పోరాటాలలో అమరులైన మాదిగలకు జోహార్ జోహార్ అని నినాదాలు చేశారు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వ్యవహరించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వారు ధన్యవాదాలు తెలిపారు ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు జీవో అమలు చేయాలని పంపించడం హర్షంచితగ్గ విషయమని వారున్నారు ఈ కార్యక్రమంలో జే గురవయ్య హెచ్ వెంకటసుబ్బయ్య ఎన్ ప్రసాద్ ఎం. ఎస్.పి బద్వేల్ మండల అధ్యక్షులు గొడుగునూరు ప్రతాప్ ఎమ్మార్పీఎస్ బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు బి. రంగనాయకులు ఓ భాస్కర్ కే శీను ఎస్ చెన్నయ్య జే గురువయ్య జి.కృష్ణ టి రవీంద్ర సివి రమణ అనకర్ల సుందరయ్య జి ప్రకాష్ జాల రాజన్న దానమయ్య ఓ ప్రసాద్ ఎస్ దేవానందం అనకర్ల ఆనందరావు బాల గురయ్యా ప్రసాదు కృష్ణ మరియు ఎం ఎస్ పి నాయకులు తదుపరులు పాల్గొన్నారు

# సుప్రీం తీర్పుతో మాదిగల చిరకాల స్వప్నం నెరవేరింది

**జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ మాదిగ**



కమలాపురం మేజర్‌న్యూస్ : సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల చిరకాల స్వప్నం నెరవేరిందని ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ మాదిగ తెలిపారు. గురువారం కమలాపురంలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో తీర్పు రావడంతో ఎంఆర్పిఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధి అవకాశాలలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఈ అన్యాయ నరికట్టేందుకు ఎస్సీ వర్గీకరణ ఒకటే పరిష్కారమని ధ్యేయంతో పోరాటాలు చేశామన్నారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటానికి ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు నిలిచిందన్నారు గత 30 సంవత్సరాలుగా చేస్తున్న పోరాట ఫలితమే ఈ తీర్పు అన్నారు మాదిగల చిరకాల కల నెరవేరిన రోజు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించిన విజయాల్లో ఎస్సీ వర్గీకరణ అతి ముఖ్యమైన విషయం ఆ తీర్పును వెలువరించిన ఇన్ని రోజులుగా మనము చేసిన పోరాట ఫలితం ఉద్యమంలో ఎంతోమంది మాదిగ బిడ్డల ప్రాణ త్యాగ ఫలితమే ఈరోజు మన కష్టాలు గుర్తించి తీర్పు వెలువరించడం జరిగిందన్నారు. ఈ తీర్పును చూసి యావత్ మాదిగ జాతి హర్షద్ బాణాలతో పంచుకుంటుంది కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా తను పడిన కష్టానికి ఫలితం దక్కినదని కృష్ణ మాదిగకు శిరస్సు వంచి మాదిగ జాతి బిడ్డలు వందనాలు తెలియ పరచుకుంటున్నారు మాదిగ జాతి కి ఆయన త్యాగ ఫలితమే ఈరోజు ఈ తీర్పు రావడం జరిగినది ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధాప్య పింఛన్ల పంపిణీ



ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్: గురువారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని అర్హత కలిగిన గ్రామస్తులకు మండల స్థాయి పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో స్థానిక టిడిపి నాయకులు పంపిణీ చేయడం జరిగింది. స్థానిక నాయకులు పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఉదయం 6 :00 గంటల నుంచి పింఛన్ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో తాము ఇంటింటికి తిరిగి చేతి వేలిముద్ర ద్వారా లబ్ధిదారునికి పింఛన్ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పరిపాలనలో రాష్ట్రము సుభిక్షంగా ముందుకు సాగుతుందని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో చూడవచ్చన్నారు. రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారన్నారు. పింఛన్ తీసుకున్న లబ్ధిదారులు సైతం చంద్రబాబు నాయుడు పరిపాలనను కొనియాడారు. అదేవిధంగా ఒంటిమిట్ట మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో పార్టీ నాయకులు అధికారుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎంపీడీవో జి.ఎస్. రామచంద్ర, ఈవోపీఆర్డి కుమార్ రంగయ్య, ఒంటిమిట్ట కార్యదర్శి సునీల్ కుమార్, సచివాలయ సిబ్బంది ముఖ్య నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 8న ఎంఎన్‌సి ఎన్నికలు

పెద్దమండెం, మేజర్‌న్యూస్ : స్కూల్ యాజమాన్య ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం అయ్యింది. ప్రతుతం వున్నా తల్లితండ్రులు కమిటీల స్థానం లో పాఠశాల యాజమాన్యం కమిటీలు ఏర్పాటు అవుతున్నాయి. ఈ మేరకు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు ఉత్తర్వుర్లు జారీ చేసారు. పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలు షెడ్యూల్ ను విడుదల చేసారు. 1 వ తేదీ ప్రతి స్కూల్ లోను నోటిఫికేషన్ విడుదల చేసారు, 5 వ తారీకు వరకు అభ్యన్తరాలు స్వీకరిస్తారు. 8 న ఉదయం 7 గంటలు నుండి ఎన్నిక నిర్వహణ, అదే రోజు చైర్మన్, వైస్ చెర్మన్ ఎన్నిక, ప్రమాణ స్వీకారలు చేస్తారని ప్రతి పాఠశాల యాజమాన్యం ప్రకటనలు విడుదల చేసాయి. ఈ ఎన్నికలు ప్రక్రియ సజావుగా జరిపించాలని పెద్దమండ్యం మండల విద్య శాఖ అధికారులు రామకృష్ణ, మనోహర్ పాఠశాలలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# న్యాయానికే అంతిమ విజయం



పులివెందుల, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ పై సుప్రీమ్ కోర్ట్ తీర్పు పై "మాదిగల "హర్షతి రేకాలు" గత 3 దశాబ్దలుగా ఎస్సీ రిజర్వేషన్స్‌లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని మంధ కృష్ణ మాదిగ ఆధ్వర్యములో చేస్తున్న అనేక ఉద్యమా లకు ముగింపు పలుకుతూ గురువారం సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి చంద్ర చూడ్ నేతృత్వములో 7గురు సభ్యులతో కూడిన ఉన్నత న్యాయధి పతుల సుధీర్ఘ కాలము వాద ప్రతివాదనలతో 20 యేండ్ల పాటు దేశ ఉన్నత న్యాయ స్థానములో పెండింగ్ లో ఉన్న తీర్పు ను మాదిగలు, మాదిగ ఉపకులాలకు" విద్యా, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ, రంగాలలో అన్యాయం జరుగుతుందని భావించిన సుప్రీమ్ కోర్ట్ ఆయా రాష్ట్రాలకు ఎస్ ఎస్ట లను వర్గీకరించి న్యాయము చేయాలన్న తీర్పు ను స్వాగతిస్తూ పులివెం దుల పట్టణములో. ఎం ఆర్ పి ఎస్- ఎం ఈ యాప్ ఆధ్వర్యంలో శ్రీ అం బేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తమ చిరకాల ఆకాంక్ష నెరవేరినందుకు హర్షతి రేకాలు తెలియజేసారు. ఈ నెల 4 వ తారీకు ఆదివారము ఉదయము 10:00 గంటలకు స్థానిక విజయ హొమ్ లో మాదిగల సర్వసబ్య సమావేశం నకు పులివెందుల నియోజకవర్గ పరిధిలోని 7 మండలాల ప్రధాన కార్యవర్గ సభ్యులు హాజరు కావాలని భవిష్యత్ కార్యక్రమాలపై తీసుకోబోయే నిర్ణయాలకు జాతిని చైతన్యం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమానికి ఫైర్ రామకృష్ణ, కాళ్ళ భాస్కర్, తూర్పింటి హరి, కాకి రామసుబ్బయ్య, కత్తి నాగేశ్వరావు, సూర్యనారాయణ, జెసి. రామాంజనేయులు, పార్నపల్లి భాస్కర్, బలపనూరు హరి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా మందకృష్ణ మా దిగ ఉద్యమ పోరాట పటిమను గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.

## నాణ్యత లోపించకుండా పనులు చేపట్టాలి



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : పెద్దకాంపల్లె లో జరుగుతున్నసిమెంట్ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించకుండా పనులు చేయాలని స్థానిక నాయకులు గంధం మోహన్ బాబు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఎస్సీ ని కలవడం జరిగింది. గురువారము ఆయన చాంబర్లో కలిసి అభివృద్ధి పనుల గురించి చర్చించారు. రోడ్డు డ్రైనేజీ పనులు జాప్యం లేకుండా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అయ్యవారు, నరసింహ నాయుడు ఇతర గ్రామ పెద్దలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## ఎస్.పి ఆదేశాలతో గంజాయి విక్రయాలపై కొనసాగుతున్న దాడులు

### టూ టౌన్ పి.ఎస్ పరిధిలో వ్యక్తి అరెస్టు, 1.75 కిలోల గంజాయి స్వాధీనం

కడప, క్రైం, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, కడప ఇన్‌చార్జ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు గంజాయి విక్రయాలపై దాడులు కొనసాగిస్తున్నారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌస్ నగర్, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ సమీపంలో గురువారం మధ్యాహ్నం గంజాయి విక్రయిస్తున్న షేక్ మహమ్మద్ అజారుద్దీన్ అలియాస్ అజ్జు (26 ఓసిసి: ప్రైవేట్ ఉద్యోగి) అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు కడప టూ టౌన్ ఇంచార్జ్ సి.ఐ శివశంకర్ నాయక్ తెలిపారు. గంజాయిని విక్రయిస్తుండగా, పంచాయతీదార్ల సమక్షంలో అతని వద్ద నుండి 1.75 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని,సిఆర్ నెం. 210/24గా కేసు నమోదు చేసి.అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగిందని సి.ఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్.ఐ సంజీవరాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : బి. కొత్తకోట మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అధికారులు, టీడీపీ శ్రేణులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి వివిధ రకాల పింఛన్లను పంపిణీ చేశారు. గురువారం బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, అధికారులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ మనోహర్, మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, మాజీ ఉపసర్పంచ్ సమీవుల్లా, మాజీ ఎంపీటీసీ ఉమాదేవి, టిడిపి నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పంచాయతీ సెక్రెటరీ లు, తదితరులు, పాల్గొన్నారు.

## సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ



రాజంపేట, మేజర్ న్యూస్ : సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ లో తెలుగుదేశం నాయకులు ఉదయం 5.30 గంటలకే రాం నగర్..హైదర్ నగర్ తదితర ప్రాంతాలకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ సుధాకర్.అన్నమయ్య జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ .రాజంపేట టీడీపీ పార్టీ మాజీ అధ్యక్షుడు సంజీవ రావు..మాజీ ఫిజికల్ డైరెక్టర్ శామీర్ భాష. నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు..

## పంచాయతీరాజ్ కమిషనర్, పవన్ కళ్యాణ్ ఓఎస్డినీ కలిసి బత్యాల

### పనికి ఆహార పథకంలో పనిచేసిన కార్మికులకు పేమెంట్ విడుదల చేయాలి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : పనికి ఆహార పథకం (ఉపాధి హామీ) లో పనిచేసిన కార్మికులకు సుమారు 100 రోజులకు సంబంధించిన కూలీలు రాక సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాటిని తక్షణం పరిష్కరించి వారికి రావలసిన కూలీలు విడుదల చేయాలని కోరుతున్నట్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి %�డ% పంచాయతీరాజ్, అడవులు, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు మాన్యశ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లాలని గురువారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బత్యాల చంగల్ రాయుడు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్ మైలవరపు కృష్ణ తేజని, పవన్ కళ్యాణ్ ఓఎస్డి విత్ పర్సనల్ సెక్రెటరీ మధుసూదన్‌ని కలసి తెలిపారు. దీనికి ఆ అధికారులు ఇద్దరూ స్పందిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పిదనం వల్ల మేము ఆ కూలీల డబ్బును రిలీజ్ చేయలేకపోయాము వాస్తవానికి కేంద్రం దగ్గర అనుమతి తీసుకొని పనిచేయాలి పర్మిషన్(అనుమతి) తీసుకోకుండా పనిచేయడం వల్ల ఇలాంటి ఆటంకాలు ఏర్పడ్డాయని ప్రస్తుతం దాన్ని సరి చేయడం జరిగిందని ఆగస్టు 10వ తేదీ నుండి 15వ తేదీ లోపల ఉపాధి హామీలో పనిచేసిన కార్మికులందరికీ కూలీలకు చెల్లిస్తామని అధికారులు ఇద్దరు గంటాపదంగా తెలియజేశారు. ఈరోజు ఉదయమే ఢిల్లీ నుండి వచ్చాము ఇప్పుడే దీనిపై మీటింగ్ కూడా జరిగిందని అందువల్లే నీకు ఈ విషయాన్ని మీకు స్పష్టంగా తెలియజేస్తున్నామని అధికారులు ఇద్దరు అనడంతో కార్మికుల కష్టాన్ని, ఇబ్బందులను గుర్తించి వారి కూలీలను వెంటనే అందజేయాలని కృషి చేస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి సంబంధిత అధికార బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతతోనే పింఛన్ల పంపిణీ

### మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



వీరబల్లి, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక సామాజిక బాధ్యతతో నే పింఛన్ల ను 4000 రూపాయలకు పెంచి పంపిణీ కి శ్రీకారం చుట్టారని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు .మండల కేంద్రంలో పలు వీధుల్లో సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద లబ్ధిదారులకు పంపిణీ చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల పాటు 250 రూపాయలు చొప్పున పెంచుతూ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. చంద్రబాబు ఒకే పర్యాయం 4వేలకు పెంచి పంపిణీ చేయడం వల్ల లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. గత ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎటువంటి న్యాయం చేయలేదు అన్నారు. కేవలం మాయమాటలతో, తప్పుడు ప్రచారంతో కాలం వెల్లదీశారని ఆయన విమర్శించారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఆంజనేయులు రెడ్డి ,నాగప్ప నాయుడు ,యువ నాయకులు ధీరజ్ రెడ్డి, సాయి రాజు, నాని, రమణ,వీరామృత నాయుడు, జేయుడు, సందీప్ కుమార్ రెడ్డి,శివ, నరిసింహులు తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు అమృతం

### పిహెచ్‌సి వైద్యురాలు స్వాతిసాయి



వేంపల్లె, మేజర్‌న్యూస్: శిశువుకు తల్లి పాలు అమృతం లాంటిదని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు స్వాతిసాయి పేర్కొన్నారు. గురువారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం గర్భిణీ, బాలింత మహిళలకు తల్లి పాల గురించి అవగాహన కల్పించారు. అలాగే పిహెచ్సి హెచ్ఇ షఫిఉన్నిషా మాట్లాడుతూ కాన్పు అయిన గంటలోపే శిశువుకు ముర్రుపాలు ఇవ్వాలన్నారు. 6 నెలల వరకు శిశువుకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని కోరారు. ఆగస్టు 1 నుంచి 7 వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వర్ణలత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే టేక్ హెూం రేషన్, బాలామృతం తల్లులందరూ సద్వినియోగం చేసుకోవాలని, వాటి విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓలు వెంకటరత్నం, బస్సయ్య, సూపర్వైజర్ వెంకటలక్షుమ్మ, ఏఎన్‌ఎం అంజనమ్మ, ఆశా సౌజన్య పాల్గొన్నారు.





www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా నడుపబడుతున్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, కొండాపురం, దువ్వూరు.
అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

## మరొకరికి ఆదర్శవంతం కావాలి

### నిర్వాహకులు సిహెచ్ విజయబాబు



కడప సిటి మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా నుంచి వచ్చిన దేవర కుటుంబ సభ్యులు నగరంలోని పాత రిమ్స్ లో ఉన్న ఆదరణ షెల్టర్‌లోని నిరాశ్రయులకు అన్నదానం చేసి, దుస్తులు పంపిణీ చేయడం అభినందనీ యమని ఎన్ జీ ఓ (బిసిఎల్‌డి ఎస్) అధ్యక్షులు సి హెచ్ విజయ బాబు అన్నారు గత బుధవారం దేవర కుటుంబ సభ్యులు ఆదరణ షెల్టర్‌ను సందర్శించారు ఈ సందర్భంగా విజయ బాబు మాట్లాడుతూ పక్కింటి వారికి కూడా సహాయం చేయలేని నేటి సమాజంలో ఇలాంటి దాతలు ముందుకు వచ్చి సహాయం అందించడం పలువురికి ఆదర్శంగా నిలుస్తుం దని తెలిపారు. కార్యక్రమంలో దేవర వాణి నిర్మల, ఎస్‌జి మయూర, దేవసహాయమ్మ, జీవన్, షెల్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవ్వ తాతల ముఖాల్లో వెలుగు

### పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట మండలం కూచువారి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వైబియన్ పల్లి రాజీవ్ నగర్ అహ్మద్ నగర్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ 4000 పెన్షన్ చేతిలోకి తీసుకున్న అవాతాతల ముఖాల్లో వెలుగు కనబడుతుందని వారన్నారు ఉదయాన్నే ఆరు గంటల నుండి ఇంటి దగ్గరికి వెళ్లి నిద్రలేపి అవాతాతలకు పెన్షన్ ఇవ్వడం వారి ముఖాల్లో చిరునవ్వు చాలా సంతోషాన్ని ఇచ్చిందని లక్షల మందికి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు పెన్షన్లు ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి సామాజిక పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావించి ఒక యజ్ఞంగా చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కూటమి నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని వారు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మొల్లగూరి సుబ్రహ్మణ్యం ఉపసర్పంచ్ మల్లికార్జున మాజీ ఎంపీటీసీ కిష్టయ్య యువ నాయకులు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## అవినీతి సొమ్ము తిన్నదంతా కక్కిస్తా : నల్లారి




పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు పంచాయతీ నిధులు దాదా పు 3 కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగంపై తెలుగుదేశంపార్టీ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పెద్దఎత్తున మండిపడ్డారు. ఆయన శాసన సభ్యులుగా ఎన్నికైన తొలిసారిగా పీలేరు పంచాయతీ కార్యాలయం వచ్చారు. అక్కడ జరిగే అవకతవకలు మూడు కోట్ల వరకు నిధులు పక్కదోవ పట్టడంపై సంబంధిత అధికారులకు అడిగి తెలుసుకున్నారు. పీలేరు పట్టణం లోని పంచాయతీలో పని చేస్తున్న కార్మికుల దగ్గర వెట్టిచాకిరి చేపించి, నిధులు పక్కదోవ పట్టించి వైసీపీ నాయకుల కుటుంబ సభ్యులపై, కట్టుకున్న భార్యల పేర్లు పెట్టి నిధులు దుర్వినియోగం చేయడం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్లే కారుకు పంచాయతీ నిధులతో డీజిల్ పట్టిం చడం దురదృష్టకరమని అన్నారు. పంచాయతీ నిధులు వాడుకున్న అవినీతి సొమ్మును కచ్చితంగా ఇంక్వైరీ వేపించి కఠిన చర్యలు తీసుకొంటానని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో నేను ప్రజల దగ్గరికి వెళ్ళినపుడు నా దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయని ఇక్కడ వార్డు మెంబర్ ఎవరు అని ప్రశ్నిం చగా తెలియదని చాలా మంది ప్రజలు అన్నారని, ప్రజా స్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగితే ఎవరు వార్డు మెంబర్, ఎవరు సర్పంచ్ తెలిసేదని, అలా కాకుండా దౌర్జన్యంగా ప్రతిపక్షాలపై దాడులకు పాల్పడి బెదిరించి కుర్చీ మీద కూర్చోవడం పద్ధతి కాదని అన్నారు. ఎవరిపైన కక్ష సాధింపు చర్యలు ఉండవని జరిగిన అవినీతి పై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. పంచాయతీ అభివృద్ధికి సామరస్యంగా సమిష్టి కృష్టితో అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గురుమోహన్, సర్పంచ్ జీనత్ షఫీ, పంచాయతీ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు

### టిడిపి నాయకులు డాక్టర్ గుండ్లకుంట మార్కు గురవయ్య

కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలం సింగరాయపల్లె గ్రామ టీడీపీ నాయకులు డాక్టర్ గుండ్ల గుంటమార్కు(గురవయ్య)మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇచ్చిన హామీని నెరవేర్చిన దమ్మున్న రాజకీయ చాణక్యుడు మా మాదిగ జాతి బడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నికల హామీని నెరవేర్చిన దమ్మున్న నాయకుడు మా చంద్రబాబు నాయుడుకు జీవితాంతం ఋణ పడి ఉంటామని వారు పేర్కొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీధర్



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పంచాయతీ గ్రామాలలో ముక్కా సాయి వికాస్‌రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పెన్షన్ పంపిణీ చేశారు ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు పంచాయతీలలో ఇంటింటికి తిరిగి పెన్షన్ పపంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గెద్ది పెంచలయ్య పయ్యావుల కోటేశ్వర నాయుడు గాలి సురేష్ షేక్‌రజువుల్ల పాల్గొన్నారు

## తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా



చాపాడు మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని చాపాడు, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వెదురూరు సచివాలయం, వెదురూరు గ్రామంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఓబులేసు పాల్గొన్నారు.అనంతరం డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోనే తల్లి యొక్క పసుపు రంగులోని చిక్కటి పాలు (ముర్రుపాలు )అమృతం లాంటివి అని, బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని బిడ్డను అనేక రోగాల నుండి సురక్షతంగా ఉంచుతుంది. తల్లి పాలు బిడ్డ శరీరానికే కాదు తన మెదడుకి కూడ పోషణ ఇస్తుందని, నవజాత శిశువు యొక్క మొదటి ఆహారమైన తల్లి పాలతో ఉన్న పోషక గుణాలు ఏ ఇతర పాలలో ఉండవన్నారు.మనమందరం కలిసి ప్రతి బిడ్డకు తల్లి పాలు అందాలనే ప్రతిజ్ఞ చేసి తల్లులు కాబోతున్న వారికి సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబురెడ్డి,యంఎల్ హెచ్ పి ఫర్హాట్ అంజుమ్,ఏయన్ యం సాలమ్మ, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, వేదమణి, జ్యోతి, రామసుబ్బమ్మ, అంగన్వాడీ కార్యకర్త అమరావతి గ్రామ గర్భిణీ మహిళలు, బాలింతలు, ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతతోనే పింఛన్ల పంపిణీ

### మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



వీరబల్లి , మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక సామాజిక బాధ్యతతో నే పింఛన్ల ను 4000 రూపాయలకు పెంచి పంపిణీ కి శ్రీకారం చుట్టారని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు .మండల కేంద్రంలో పలు వీధుల్లో సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద లబ్ధిదారులకు పంపిణీ చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల పాటు 250 రూపాయలు చొప్పున పెంచుతూ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. చంద్రబాబు ఒకే పర్యాయం 4వేలకు పెంచి పంపిణీ చేయడం వల్ల లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. కేవలం మాయమాటలతో, తప్పుడు ప్రచారంతో కాలం వెల్లదీశారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఆంజనేయులు రెడ్డి, నాగప్ప నాయుడు ,యువ నాయకులు ధీరజ్ రెడ్డి , సాయి రాజు , నాని, రమణ, వీరామృత నాయుడు, జేయుడు, సందీప్ కుమార్ రెడ్డి,శివ, నర్సింహులు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

### లక్కిరెడ్డిపల్లె రోడ్ షోలో మంత్రి మండిపల్లి



లక్కిరెడ్డిపల్లి,మేజర్ న్యూస్ వెలుగల్లు ప్రాజెక్టు నుంచి ప్రత్యేక కాలువలు ఏర్పాటు చేసి లక్కిరెడ్డిపల్లి మండలానికి సాగునీరు అందించి మండలాన్ని సస్యశ్యామలం చేస్తామని, రెండు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తామని రాష్ట్ర రవాణా, క్రీడల యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండలంలోని యనమల వాండ్లపల్లి ,అనంతపురం ఈడిగపల్లె, వడ్డేపల్లి, జి.జి రాచపల్లి, లక్కిరెడ్డిపల్లి గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా పలకరించి అన్ని విధాల ఆదుకుంటానని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ప్రతి గ్రామంలోనూ మహిళలు కర్పూర హారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం గంగమ్మ వడ్డేపల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండల ప్రజల రుణం తీర్చుకుంటానని వచ్చే ఐదు సంవత్సరాలలో రాయచోటి అన్నమయ్య జిల్లాకు పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. మండలంలో 16 గ్రామపంచాయతీలలో కొత్తగా బోర్లు వేసి తాగునీరు సమస్యలేకుండా చూస్తామన్నారు. ప్రతి పల్లెకు తారు రోడ్లు ఏర్పాటు చేసి బస్సు అవసరమైన గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతినెల 1వ తేదీన పెన్షన్ల పంపిణీ పండుగ జరుపు కుంటామని ప్రతి నిరుపేదకు పక్కా గృహాలు పార్టీలకు అతీతంగా అర్హులంద రికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం అడుగడుగునా ప్రజలు ఇచ్చిన వినతులను స్వీకరించి సమస్యల పరిష్కరిస్తా మని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి జోనల్ మాజీ చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి ,టిడిపి మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్, రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సంఘం ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, ఆరిపుల్ల, జయచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, సిఐ జీవన్ గంగనాద బాబు ఎస్సై విష్ణువర్ధన్, పోలీసులు, తాసిల్దార్ రెడ్డన్న, చెల్లు శ్రీనివాసులు, దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు, కావలి ఆంజనేయులు, అన్ని శాఖల అధికారులు, టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులకు పూర్వ వైభవం : ఎంపీపీ రమాదేవి



అట్లూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ. ప్రభుత్వంలోనే రేషన్ డీలర్లకు పూర్వ వైభవం వస్తుందని అట్లూరు మండల ఎంపిపి అధ్యక్షురాలు పొత్తవి రమాదేవి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు అనంతరం ఆమె ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, పాలకొండు రాజశేఖర్ రెడ్డితో కలిసి కుంభగిరి పంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం కాలనీలో రేషన్ షాపును ప్రారంభించారు రేషన్ షాప్ లో బియ్యం చక్కెరతో పాటు నిత్యవసర వస్తువులు తక్కువ ధరకే అందుబాటులో ఉంటాయని చక్కెర, కందిబేళ్లు, నూనె, రాగులు, ఉప్పు లాంటి వస్తువులు తక్కువ ధరలకే రేషన్‌షాప్‌లో పొందవచ్చునున్నారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాజారెడ్డి, నారాయణ రెడ్డి,తిరుపాల్ రెడ్డి, ఋషికేశవ, జెసిబి సుబ్బారెడ్డి, కొల్లు వెంకట సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సాయి కృష్ణారెడ్డి, నందగోపాల్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, పరశురాముడు, వేణు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్ : పెద్దతిప్ప సముద్రం మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అధికారులు, తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు గురువారం పెద్దతిప్ప సముద్రం మండల కేంద్రంలో తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్, మండల అధ్యక్షుడు శంకర్, ఆధ్వర్యంలో వృద్ధాప్య, వికలాం గులు, వితంతువులు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల గడప గడపకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాలగిరి రామాంజులు, పరదేసి చంద్ర, జనసేన నాయకులు సుధీర్, పవన్, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రసాద్ బాబుని కలసిన అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు

### నూతన కార్యవర్గాన్ని అభినందించిన సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సభ్యులు గురువారం నాడు గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ప్రసాద్ బాబుకు విన్నవించారు. అందుకు ప్రసాద్ బాబు స్పందిస్తూ టిడిపి ప్రభుత్వంలోనే జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, జర్నలిస్టుల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి శ్రీనివాసులు, కార్యదర్శి కొండూరు రవి ప్రకాష్ రాజు, గౌరవ సలహాదారులు రెడ్డయ్య, గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు, ఉపాధ్యక్షులు శీను, అహ్మద్ భాషా, అస్లాం, సంయుక్త కార్యదర్శులు నారాయణ, మణికంఠ, ఆర్గనైజర్ సెక్రెటరీ బిటెక్ శివ, కోశాధికారి రెడ్డి ప్రసాద్, కార్యవర్గ సభ్యుల తోపాటు మీడియా సోదరులు రషీద్, బ్రహ్మానందరెడ్డి, బిలాల్‌లు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



తొండూరు, మేజర్‌న్యూస్ : స్థానిక తొండూరు గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం విద్యార్థులకు జూనియర్ కలశాల ప్రిన్సిపల్ మురళీధర్ రావ్ ఉచిత పాఠ్య పుస్తకాలు గురువారం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ రావ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఉన్నత విద్యను విద్యార్థులు అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 13వ ఎస్పీఎఫ్ ఆవిర్భావ సభ



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : 13వ ఎస్‌పిఎఫ్ ఆవిర్భావ సభ ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా పిల్లలకు దుస్తులు మరియు బుక్స్ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎస్ డబ్ల్యు ఓ రామాంజనేయ ఏపీ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గుడిమే ప్రసాద్ దృశ్యాలువతో సత్కరించడం జరిగింది అనంతరం పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ భావి భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఉత్తమ పౌరులుగా తీర్చే విధంగా ఉండాలని ప్రతి పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండే విధంగా కృషి చేయాలని కోరడమైనది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని గుర్తుచేసుకొని ఆయన చేసిన సేవలను గుర్తించుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమం నందు ఎస్పీఎఫ్ ఉపాధ్యక్షులు సురేంద్ర ప్రధాన కార్యదర్శి కాశి రామ్మోహన కార్యదర్శి అంజన్న ప్రసాద్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ బాబు కన్వీనర్ నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు కార్యదర్శి గద్దం నరేష్ కోశాధికారి మూలంటి ప్రకాష్ ఎస్ పి ఎఫ్ టీవీ ఛానల్ చైర్మన్ వెంకటసుబ్బయ్య1 తదితరులు పాల్గొన్నారు పైడిపల్లి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ఎస్పీఎఫ్ ఎప్పటికి చేస్తూ ఉంటుందని తెలిపారు.

## మాదిగల చిరకాల స్వప్నం నెరవేర్చిన భారత అత్యున్నత న్యాయస్థానం

### మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ నాయకులు ఓబుళాపురం శోభన్ కుమార్



కలసపాడు మేజర్‌న్యూస్ : ఉద్యోగుల సమైక్య జాతీయ నాయకులు ఓబులాపురం శోభన్ కుమార్ మాట్లాడుతూ మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లలో జరిగిన అన్యాయాలను సామాజిక అసమానతలను తొలగించడానికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిపిన పోరాటం వల్ల సుప్రీంకోర్టు తీర్పు మాదిగ, మాదిగ ఉపకులాల జీవితాల్లో వెలుగు నింపిందన్నారు. అమరవీరుల ఆశయాలు నెరవేర్చిన రోజన్నారు. ఈ పోరాటానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వ పెద్దలు తమ పరిధిలో చట్టం చేసి నోటిఫికేషన్లు నవరించాలని కోరారు. మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో భవిష్యత్తు కార్యాచరణకు సిద్ధం కావాలని జాతి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ విజయం ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు అంకితం అన్నారు.

## పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి ముర్రుపాలే శ్రీరామ రక్ష

### ప్రపంచ తల్లి పాలవారోత్సవాలు ప్రారంభం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలె బిడ్డ కు శ్రీరామ రక్ష అని ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత పేర్కొన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా పులివెందుల పట్టణం లోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ స్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలకు, తల్లులకు ఏర్పాటు చేసిన తల్లి పాల వారోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి ముర్రు పాలే మొదటి టీకా గా పని చేస్తాయి,ఈ ముర్రుపాలు బిడ్డ పుట్టిన గంట లోపే శిశువు కి పట్టడం ద్వారా శిశువులకు రోగ నిరోధక శక్తిని పెరిగి శిశువు జీవితాంతం ఆరోగ్యం గా ఉండేందుకు అవకాశం ఉంటుంది అని మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి తల్లి పాల ఆవశ్యకత ను బిడ్డ యొక్క ఆరోగ్యం పై తల్లులకు మరియు ప్రజలకు తల్లిపాలపై అవగాహన కల్పించాలని అలాగే బిడ్డకు 6 నెలలు పూర్తి అయ్యే వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలి, 6 నెలలు పూర్తి అయిన తరువాత అదనపు ఆహారం తో పాటు 2 సంవత్సరాల వరకు తల్లి పాలు తప్పనిసరిగా బిడ్డ కు 2 గంటలకు ఒకసారి పాలు తాపించాలి. బిడ్డకు తేలికగా జీర్ణం అయ్యే ఆహారం కేవలం తల్లి పాలు మాత్రమే అని, తద్వారా బిడ్డకు ఆస్తమా, చర్మ వ్యాధులు, అలర్జీ లాంటి రోగాల బారిన పడకుండా బిడ్డ సురక్షితంగా ఉంటుంది. అనంతరం ఐసీడీఎస్ కార్యాలయం నుండి పూల అంగళ్ళ కూడలి వరకు తల్లి పాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించడం జరిగింది. పూల అంగళ్ళ కూడలి లో మానవహారంగా ఏర్పడి తల్లి పాల ప్రాముఖ్యత ను తెలియజేసే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్‌లు, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

బద్వేలు, మేజర్‌న్యూస్ : కడప జిల్లా బద్వేల్ పట్టణంలో శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ పేరుతో ఉన్నప్పటికీ బద్వేల్ పబ్లిక్ స్కూల్ అని పేరు పెట్టుకుని ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఒక అపార్ట్మెంట్లో పాఠశాల నిర్వహిస్తున్నారని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట గురువారం నాడు ధర్నా నిర్వహించారు అనంతరం ఎంఈఓ కార్యాలయం సిబ్బంది రాధా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ బిబద్వేల్ పబ్లిక్ స్కూల్‌లి పై చర్యలు తీసుకోవాలని అనుమతులు లేకుండా సీబీఎస్ఈ పాఠశాలను చెప్పి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాది రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారని. విద్యాశాఖ అధికారుల అండదండలతో ఆ పాఠశాల నిర్వహిస్తున్నారని విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు దశలవారీగా ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు కుమార్. ప్రమోద్. హరి. శివమణి. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే




మదనపల్లె, మేజర్‌న్యూస్ : మైనారిటీలలో విద్యా చైతన్యం రావాలని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. గురువారం స్థానిక మునిసిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) ఉచిత శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో రాణించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 19 కేంద్రాలలో టెట్ ఉచిత శిక్షణ కేంద్రాలను స్థాపించడం జరిగిందన్నారు. 45 రోజులపాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు అనుభవ జ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. 45 రోజుల పాటు జరిగే శిక్షణా సమయంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థుల కోసం తన సొంత ఖర్చులతో వసతి ఏర్పాటు, భోజన వసతి కూడా తానే కల్పిస్తానని చెప్పారు. అదేవిధంగా టెట్ ఉచిత శిక్షణ కాలంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను తానే కల్పిస్తామన్నారు. శిక్షణా కేంద్రంలో వంద మందికి మాత్రమే అవకాశం ఉండగా 150కు పైగా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని, వారికి కూడా శిక్షణా అవకాశం కల్పించాలని రూటా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, కోర్స్ డైరెక్టర్ ఎస్ షాజహాన్, ఉపాధ్యాయులు ఇస్మాయిల్, హుమాయూన్‌లు ఎమ్మెల్యేను కోరగా ఆయన సంబంధిత శాఖ మంత్రి అధికారులతో మాట్లాడి సీట్ల సంఖ్యను పెంచుతానన్నారు. మైనారిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఓ ప్రభాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాజహాన్, విద్యుత్ శాఖ డిఈ గంగాధర్, కౌన్సిలర్ కరీముల్లా, రూటా రాష్ట్ర కార్యదర్శి పఠాన్ మహమ్మద్ ఖాన్, ఉపాధ్యాయులు ఇస్మాయిల్, హుమాయూన్, సైదాబాను, హాఫీజ్, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ విద్యాసాగర్, అక్బర్ ఖాన్, దాదు, మహమ్మదీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులలో ఆనందం నింపిన ఎన్టీఆర్ భరోసా

### వాల్మీకి ధర్మసమాజ్ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు గంపల గంగరాజు



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిన వేళ లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసిందని రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు గంపల గంగరాజు హర్షం వ్యక్తం చేశారు. గురువారం చౌడేపల్లి మండలం, కాగతి పంచాయతీలో అవ్వ,తాతలు, దివ్యాంగులకు టిడిపి నాయకులతో కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంపల గంగరాజు మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 15,000, దివ్యాంగులకు రూ. 6000, అవ్వ, తాత, వితంతువులకు రూ. 4000 వేలు అందజేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అదేవిధంగా పుంగనూరు నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి (చల్లా బాబు) ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగుల సహకారంతో పంచాయతీలో తొలిరోజే దాదాపు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందన్నారు. పెన్షన్లు అందిన వేళ ఆనందంగా ఇళ్లకు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో సూపర్ సిక్స్ పథకాలను సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమర్థవంతంగా అమలు చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో తాను భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. ఇక చల్లా బాబు సారధ్యంలో పుంగనూరు నియోజకవర్గం అన్నిరంగాల్లో ప్రగతిని సాధిస్తుందన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుతో ఎమ్మార్పీఎస్ నేతల్లో ఆనందోత్సవాలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జ్ఞానేశ్వరరావు,ఉపాధ్యక్షులు జగజీవన్ రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆనందోత్సవాలు నిర్వహించారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుతో ఆనందం వ్యక్తం చేస్తూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా నేడు న్యాయమే గెలిచిందని ఆనందిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెంద్రాయుడు, నారాయణ, హృదయనాథ్, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు గురవయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి కేక్ కట్ చేశారు. బాణా సంచాలు పేల్చారు. రంగులు చల్లుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీటర్,ఎస్ ఆర్ కృష్ణ మాదిగ, ఎర్రంపల్లి రవి, చలపతి,శ్రీకాంత్,ఓబులేసు, విజయ్,గురవయ్య, నరసింహులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తుపాకీతో కాల్పులు జరిపిన వ్యక్తి అరెస్ట్

### నాటు తుపాకీ, కొడవలి స్వాధీనం



మదనపల్లె క్రైమ్, మేజర్ న్యూస్ : తుపాకీతో కాల్పులు, కొడవలితో దాడి చేసిన నిందితున్ని బుధవారం మదనపల్లె తాలూకా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టుకు సంబంధించి స్థానిక తాలూకా పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ ప్రసాద్ రెడ్డి అరెస్టు వివరాలను వెల్లడించారు. డిఎస్పీ తెలిపిన వివరాల మేరకు మదనపల్లె మండలం, వలస పల్లె పంచాయతీ అరవవాండ్ల పల్లెకు చెందిన లక్ష్మయ్య కుమారుడు దివాకర్ అన్న పురుషోత్తంలకు కొద్ది కాలంగా ఆస్థి తగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో పాత కక్షలు మనసులో పెట్టుకున్న దివాకర్ 28వ తేది ఆదివారం రాత్రి స్థానిక నవోదయ పాఠశాల వద్ద అన్నా వదినలతో గొడవ పెట్టుకున్నాడు. ఈ సమయంలో వదిన రెడ్డమ్మ తమ్ముడు రెడ్డి ప్రవీణ్‌పై నాటు తుపాకీతో కాల్పులు జరపడంతో అతని కాలులోకి రవ్వలు దూసుకెళ్లి గాయపడ్డాడు. అడ్డుకున్న ఆనంద్ అనే వ్యక్తిపై కొడవలి దాడి చేసి గాయపరిచాడు. గాయపడిన బాధితులను స్థానిక సర్వజన బోధన ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు దర్యాప్తు అనంతరం నిందితుడు దివాకర్ (29)ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ శేఖర్, ఎస్సై రవికుమార్, సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

## పింఛన్ల పంపిణీ చేసిన బొజ్జ రోషన్న, సర్పంచ్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణంలోని బలిజ కోట, ముస్లిం కోట, తంబాబావివీధి, సీనప్పబావి వీధి, మూల వీధి ,చిదానంద నగర్, బెస్త వీధి తదితర వీధులలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కానుక కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం కూటమి ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్న, మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పాల్గొన్నారు. గురువారం ఒకటో తేదీ పట్టణంలో తెల్లవారు జాము నుంచి ఈ పెన్షన్లను సచివాలయ ఉద్యోగస్తుల ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం ఒకటవ తేదీన పెంచిన పెన్షన్లను ఇచ్చేటప్పుడు అవ్వ తాతల, మహిళల, వికలాంగుల ముఖాల్లో చిరునవ్వు కనిపించిందన్నారు. ప్రతి పేదవాడి ముఖాల్లో చిరునవ్వు చూడటమే చంద్రబాబు లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు లేత్ మిషన్ షరీఫ్, దర్వేష్, రామయ్య, లక్ష్మణరావు, వెంకటయ్య, ప్రసాద్, జనసేన నాయకులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు పై హర్షం



బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ : ఎస్సీ, ఎస్టీ, వర్గీకరణ పై గురువారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బి.కొత్తకోట జ్యోతి బస్టాండ్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి స్వీట్లు పంచిపెట్టి ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, నాయకులు బాణాసంచా కాల్చి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ చేపట్టిన పోరాట ఫలితమే అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము వెంకటేశ్వర్లు (చిన్న) మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు భవాని వెంకటేష్, పలక రవి,తోలు ఆంజనేయులు, మల్లి మొగ్గ వెంకట రమణ, ఓబులేసు, గంగులప్ప, రమణ సీనియర్ నాయకులు రామంజులు, టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సొట్ట సురేంద్రబాబు, టిడిపి నాయకులు శరత్, దేవుడు నాగరాజు,ప్రకాష్ గౌడ్, రాజమండల కన్వీనర్ చౌడప్ప, గణపతి, శ్రీనివాసులు, చౌడసముద్రం సురేష్ ,వేణు, గంగన్న, మరవ పల్లిశంకర, లక్ష్మన్న, రాముడు, పలక బాబు,సూరి, బాస్ జిల్లా నాయకులు సచిన్, మాధవ, గంగాధర్, ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్ర, పురుషోత్తం, రాజు, ముని,అంజి,కళ్యాణ్, వెంకటేష్ ,బి.కళ్యాణ్, శ్రీనాథ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ను పంపిణీ చేసిన - రితీష్ రెడ్డి



అట్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను గురువారం ఒకటవ తేదీ కావడంతో తెల్లవారకు ముందే సచివాలయ సిబ్బందితో కలిసి టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం తలపించే విధంగా అవ్వ, తాతలకు వికలాంగులకు, అర్హులైన పెన్షన్ దారుల కు 17 రకాల ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తోంది అందులో భాగంగా గురువారం అట్లూరు మండలంలోని కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం కాలనీలలో , కొండూరు గ్రామంలో, అర్హులైన పెన్షన్ దారులకు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా రితిష్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పెన్షన్‌ను పెంచి అర్హులందరికీ పంపిణీ చేస్తున్నామని అర్హులైన వారు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని ఆయన సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గతంలో రెండు వందల పెన్షన్ ను 2000 చేసిన ఘనత కేవలం చంద్రబాబుకే దక్కుతుందన్నారు జగన్ అధికారంలోకి వచ్చాక కేవలం 1000 పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని పెన్షన్ దారులు ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు గ్రామాల్లో ఒకటో తేదీ వచ్చిందంటే పండగ వాతావరణాన్ని తలపిస్తోందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు పొత్తపి రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, బోవిల్ల నందగోపాల్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి , ఎస్సి సెల్ అధ్యక్షుడు ఋషికేశవ భాస్కర్ బాబు, కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ లక్ష్మీదేవి, సర్పంచ్ సుధా, జై కృష్ణారెడ్డి, కొల్లు.వెంకటసుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బత్తల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



పెద్ద మండెం, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గురువారం శివపురం గ్రామం నందు అటాహసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి టిడిపి తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా దాసరిపల్లి జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ పెంచిన రూ.4 వేలుకు అదనంగా మరో రూ.3 వేలు కు 1000 కలిపి లబ్ధిదారులకు మొత్తం రూ.4 వేలను అందజేయడం జరిగిందన్నారు. ప్రజల శ్రేయస్సు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని కొనియాడారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో సూపర్ సిక్స్ పథకాలకు నాంది పలికారున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెన్షనుదారులకు నేడు పండుగ రోజు అన్నారు.భవిష్యత్తులో అన్ని సంక్షేమ పథకాలను సకాలంలో అందజేసి ప్రజలకు అండగా నిలుస్తామన్నారు.

## సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం

### - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడమే టిడిపి కూటమి ప్రభుత్వ లక్ష్యమని వేంపల్లె మండల టిడిపి పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక హరిజనవాడలో ఎన్టీఆర్ సృజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేదల సంక్షేమ కోసం టిడిపి చేసిన కృషి ఎనలేనిదని, రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ సిఎం చంద్రబాబు వహిస్తున్నట్లు తెలిపారు. సృజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, టిడిపి కన్వీనర్ రామమునిరెడ్టి, నేతలు రామగంగిరెడ్డి, పాపిరెడ్డి, శేషారెడ్డి, వీర లింగేశ్వర రెడ్డి, నాయకులు జబివుల్లా, ఫయాజ్, వేమాకుమార్, నాగభూషణం, షరీఫ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్ఘ 30 ఏళ్ల పోరాటంలో న్యాయం గెలిచింది



వేంపల్లె మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో న్యాయం గెలిచిందని ఎంఇఎఫ్ మండల కన్వీనర్ ముద్ది గంగయ్య సంతోషం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. అణగారిన వర్గాలకు న్యాయం జరిగిందని, ఈ సుధీర్ఘ పోరాటంలో ఎంతోమంది అమరులైనట్లు తెలిపారు. ప్రధాని మోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సిఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్ లను కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి పుల్లయ్య, మాజీ అధ్యక్షుడు వెంకటయ్య, రమణ, ఉత్తయ్య, గంగాధర్, ఆంజనేయులు, గురునాథం పాల్గొన్నారు.